
**విలేకరులు కావలెను**
'వజ్రభారతి' తెలుగు దినపత్రిక లో
ఆంధ్ర ప్రదేశ్ మరియు
తెలంగాణ రాష్ట్రాలలో
అన్ని జిల్లాలకు, మండలాలకు
నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు,
మండల విలేకరులు కావలెను.
98498 39560

Cell : 98498 39560
RNI.No : APTEL/2021/80994
Dare to Write... Dare to fight

# వజ్రభారతి

vajrabharathi@gmail.com
ఎడిటర్ :
పమ్మి ఏడుకొండలు
సామాజిక, రాజకీయ జాతీయ తెలుగు దినపత్రిక




సంపుటి : 4 | సంచిక : 143 | ఎడిటర్ : పి.ఏడుకొండలు | వెల : 2 రూపాయిలు | తేదీ: ఆదివారం 25 -5-2025 | పేజీలు : 10 | E-mail:vajrabharathi@gmail.com



## 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీ

**పీ-4 అమలుతో ఆ లక్ష్యాన్ని అందుకుంటాం**

**అమరావతి, తిరుపతి, కర్నూలుకు విశాఖ మోడల్!**

**టెక్నాలజీ అభివృద్ధికి శీఘ్రగతిన ప్రణాళికలు**

**డిజిటల్ మౌలిక కల్పనల్లో ఆదర్శంగా నిలిచాం**

**కుటుంబానికో పారిశ్రామికవేత్త.. మా నినాదం**

**2047నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ**

న్యూఢిల్లీ: స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తి చేసుకునేనాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా నడిచేందుకు... ఇందులో దేశానికే మార్గదర్శకంగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. 'స్వర్ణాంధ్ర విజన్ 2047' ద్వారా ఆవిష్కరణలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధి

2లో

# కేంద్ర రాష్ట్రాలు కలసికట్టుగా సాగాలి

## అప్పుడు ఏ లక్ష్యమూ అసాధ్యం కాదు

- నీతి ఆయోగ్ భేటీలో సీఎంలకు పిలుపు
- రాష్ట్రానికో ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రం
- ప్రగతి వేగం పెంచుదామన్న ప్రధాని




2లో

న్యూఢిల్లీ: కేంద్రం, రాష్ట్రాలను 'టీమిండియా'గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. అవి కలసికట్టుగా పని చేస్తే ఏ అభివృద్ధి లక్ష్యమూ అసాధ్యం కాబోదని ధీమా వెలిబుచ్చారు. శనివారం ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ పాలక మండలి 10వ భేటీకి ఆయన సారథ్యం వహించారు. వికసిత భారత్%-%2047 థీమ్‌తో భేటీ సాగింది. 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ప్రతినిధులు భేటీలో పాల్గొన్నట్టు నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం వెల్లడించారు. పశ్చిమబెంగాల్, బిహార్, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలు పాల్గొనలేదని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ముఖ్యమంత్రులతో మోదీ సమావేశమవడం ఇదే తొలిసారి. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రం ఏర్పాటయ్యేలా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు. పహల్గాం ఉగ్ర దాడి లక్ష్యాల్లో జమ్మూకశ్మీర్‌లో పర్యాటకాన్ని దెబ్బ తీయడం కూడా ఉన్న నేపథ్యంలో ఈ సూచన ప్రాధాన్యం సంతరించుకుంది. "ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీ, ప్రతి నగరం, ప్రతి రాష్ట్రమూ ప్రగతి సాధించడమే మన లక్ష్యం కావాలి. అప్పుడు దేశమంతా దానంతటదే వృద్ధి చెందుతుంది. గడువు లోపలే వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఆ దిశగా అభివృద్ధి పనుల వేగం మరింత పెంచుదాం. 140 కోట్ల పైచిలుకు భారతీయుల

- మిగతా 2వ పేజీలో

# రైతులెవ్వరు అధైర్య పడొద్దు అండగా మేముంటాం

**లాభాలు ఆర్జించి నష్టాలప్పుడు రైతులను ఇబ్బంది పెట్టొద్దు**

- చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తాం
- రైతుల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు లోకేష్ ప్రత్యేక శ్రద్ధ
- సమస్య ఎక్కడ ఉంటే అక్కడికి మంత్రులం వెళ్తున్నాం
- అందరూ సమన్వయంతో పనిచేసి రైతులను పరిశ్రమలు ఆదుకుందాం
- రైతులెవరు ఆవేదనలు ఆత్మహత్య చేసుకోవద్దు
- ఆత్మహత్య అనే మాట వినపడకూడదనేది ప్రభుత్వ ధ్యేయం
- గ్రేడ్ వన్12వేలు, గ్రేడ్ 2 క్వింటా ధర 5 వేలు
- ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో రైతులతో ముఖాముఖిలో మంత్రులు అచ్చెన్నాయుడు,గొట్టిపాటి, ఎమ్మెల్యే ఏలూరి
- పొగాకు మండెలను పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యే ఏలూరి
- పి ఎం ఎల్ ఏపి పొగాకు పరిశ్రమను పరిశీలించిన మంత్రులు ఎమ్మెల్యే ఏలూరి



బాపట్ల జిల్లా (వజ్రభారతి)మే 24: రైతులెవరు అధైర్య పడవద్దని అండగా మేము ఉంటామని చివరి ఆకు వరకు కొనుగోలు చేసే బాధ్యత తీసుకుంటామని నల్లబర్లీ పొగాకు రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజారపు అచ్చెన్నాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు హామీ ఇచ్చారు. శనివారం ఇసుక దర్శిలోని టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో పొగాకు రైతులు,ఐటీసీ కంపెనీల ప్రతినిధులు, రైతు సంఘాల నేతలతో మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, విజయ్ కుమార్ ,దర్శి టీడీపీ ఇంచార్జి గొట్టిపాటి లక్ష్మీ, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీ రావు , మార్కెటింగ్ కమిషనర్ సునీత, టొబాకో బోర్డు చైర్మన్ యశ్వంత్,

2లో

## నిషేధిత భూములకూ ప్రత్యేక పోర్టల్

- ఎక్కడ రిజిస్ట్రేషన్ చేసినా సమాచారం
- ఫిర్యాదులొస్తే.. అధికారులపై చర్యలు
- గ్రామ పాలనాధికారుల పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**




2లో

హైదరాబాద్: నిషేధిత జాబితాలోని భూములు రిజిస్ట్రేషన్ కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. భూభారతి తరహాలో ప్రత్యేకంగా పోర్టల్ ఏర్పాటు చేశామని, నిషేధిత భూముల వివరాలను అందులో పొందుపరుస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా

## హస్తినకు వెళ్లిన పవన్

- నేడు ఎన్డీయే భేటీకి హాజరు
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశం
- సిందూర్, కులగణనపై తీర్మానాలు

న్యూఢిల్లీ,:ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శనివారం రాత్రి ఢిల్లీకి వెళ్లారు. ఆదివారం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగే ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశంలో పాల్గొననున్నారు. ఈ సమావేశం అశోకా హోటల్లో ఉదయం



2లో

## తెలంగాణకు పట్టిన దెయ్యం రేవంత్... శని కాంగ్రెస్



**ఒక్కోసారి వాళ్లంతట వాళ్లే బయటపడ్తరు**

**లేఖ రాయడం పెద్ద విషయమేమీ కాదు**

**పార్టీలో అంతర్గతంగానే మాట్లాడాలి**

**ఎంత పెద్ద నేతలైనా ఇదే సూత్రం: కేటీఆర్**

**ఫామ్‌హౌసకి ఎవర్నీ రానివ్వని కేసీఆర్?**

2లో



# హస్తినకు వెళ్లిన పవన్

(మొదటి పేజీ తరువాయి)

10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరగనుంది. ఎన్డీయే సమావేశానికి 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 18 మంది ఉప ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. ఇందులో కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటారు. ఈ భేటీలో రెండు తీర్మానాలను ఆమోదించనున్నారు. ఆపరేషన్ 'సిందూర్'ను విజయవంతంగా నిర్వహించిన భారత రక్షణ దళాలు, ప్రధానిని అభినందించడం, త్వరలో చేపట్టే జనగణనలో కులగణన నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి ఎన్డీయే సీఎంలు అభినందనలు తెలిపే తీర్మానాలను ఆమోదించనున్నారు. ఈ భేటీకి సీఎం చంద్రబాబు హాజరు కాలేకపోతున్నారు. ముందే నిర్ణయించిన షెడ్యూల్ ఉండటంతో నీతి ఆయోగ్ సమావేశం తరువాత ఢిల్లీ నుంచి ఏపీకి తిరిగి వచ్చారు.

## తెలంగాణకు పట్టిన దెయ్యం రేవంత్... శని కాంగ్రెస్




హైదరాబాద్:పార్టీలో అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు, అంశాలను అంతర్గతంగానే మాట్లాడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరైనా, ఏ హోదాలో ఉన్నా అలాగే చేయాలని చెప్పారు. ఈ సూత్రం పార్టీలోని అందరికీ వర్తిస్తుందన్నారు. కేసీఆర్ చుట్టూ దయ్యాలు చేరాయని చెల్లెలు కవిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో శనివారం విలేకరుల సమావేశంలో కేటీఆర్ ఆమె వ్యాఖ్యలపై స్పందించారు. నేషనల్ హెరాల్డ్ వ్యవహారంపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన తప్పనిసరి పరిస్థితుల్లో చెల్లెలి వ్యాఖ్యలపై ముక్తసరిగా స్పందించారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, ఎవరైనా తమ సూచనలు, సలహాలను ఏ విధంగానైనా తమకు ఇవ్వొచ్చని చెప్పారు. పార్టీ అధ్యక్షుడిని నేరుగా కలవొచ్చని, పార్టీ వేదికలు కూడా ఉన్నాయని, పార్టీ ఆఫీస్ బేరర్స్‌లో ఎవరినైనా కలిసి చెప్పే అవకాశం ఉందని గుర్తు చేశారు. సలహాలు, సూచనలను లిఖిత రూపంగా, మౌఖికంగానైనా చెప్పొచ్చన్న ఆయన అంతర్గత విషయాలను మాత్రం అంతర్గతంగానే మాట్లాడాలన్నారు. కవిత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, కేసీఆర్ దేవుడైతే దయ్యం ఎవరంటూ విలేకరులు ప్రశ్నించగా, తెలంగాణకు పట్టిన దయ్యం రేవంత్, రాష్ట్రానికి పట్టిన శని కాంగ్రెస్ అని కేటీఆర్ బదులిచ్చారు. దయ్యాన్ని, శనిని ఎలా వదిలించుకోవాలనేదే తమ లక్ష్యమని కేటీఆర్ సమాధానం చెప్పారు. లేఖలు రాయడం పెద్ద విషయంగా భావించి బాధ పడాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలో కోవర్టులు ఉన్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యల గురించి విలేకరులు ప్రస్తావించగా, అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, రేవంత్‌రెడ్డికి కూడా తమ పార్టీలో ఉంటే ఉండొచ్చని, సమయం వచ్చినప్పుడు వాళ్లెవరో తెలుస్తుందని, ఒక్కోసారి వారంతట వారే బయట పడతారని వ్యాఖ్యానించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరును చేర్చిందని, ఇది రాష్ట్రానికి చాలా అవమానకరమని కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డి 2015లో ఓటుకు నోటు కుంభకోణానికి పాల్పడితే ఇప్పుడు సీటుకు రూటు కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. రేవంత్ రూ.50 కోట్లు ఖర్చు పెట్టి పీసీసీ అధ్యక్ష పదవి కొనుక్కున్నారని స్వయంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టంగా చెప్పారని తెలిపారు. ఇప్పుడు ఈడీ చార్జిషీటులో ఎవరెన్ని డబ్బులు ఇచ్చారో, ఏ పదవిని ఎంతకు అమ్ముకున్నారో స్పష్టంగా చెబుతోందన్నారు. ఈడీ చార్జిషీటులో రేవంత్‌రెడ్డి పేరు ఉన్నందున నైతికత ఉంటే ముఖ్యమంత్రి పదవి నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులైనా స్పందించి రేవంత్‌తో రాజీనామా చేయించి నిష్పక్షపాతంగా విచారణకు సహకరించాలని అన్నారు. రేవంత్‌కు ఇద్దరు బాస్‌లని, రాహుల్, మోదీలను ప్రసన్నం చేసుకోవడానికే ఆయన తరచూ ఢిల్లీ వెళ్తున్నారని వ్యాఖ్యానించారు. బిల్డర్లు, కాంట్రాక్టర్లతో దందాలు, ఢిల్లీ బాస్‌లకు వేల కోట్ల చందాలు త ప్ప సీఎంగా రేవంత్ ఏమీ చేయలేదన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జిషీటులో పార్టీ ముఖ్యమంత్రి పేరు ఉంటే రాహుల్‌గాంధీ స్పందించరేమని ప్రశ్నించారు. సీఎం జపాన్ పర్యటనకు వెళ్లినప్పుడే తమకు అనుమానం వచ్చిందని, ఆ సమయంలోనే ఈడీ రాహుల్, సోనియాగాంధీలను ఏ1, ఏ2గా చేర్చిందని తెలిపారు. అప్పుడు దేశంలోని కాంగ్రెస్ నేతలంతా స్పందించారని, రేవంత్ మాత్రం ఇప్పటివరకు స్పందించలేదని అన్నారు. చార్జిషీటులో పేరున్న కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్‌ను పదవి నుంచి తొలగించాలని కర్ణాటక బీజేపీ డిమాండ్ చేస్తోందని, తెలంగాణ బీజేపీ మాత్రం రేవంత్‌రెడ్డి విషయంలో మౌనంగా ఉంటోందని ప్రస్తావించారు. బీజేపీ, కాంగ్రెస్ మధ్యసంబంధాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవాలని సూచించారు. బీజేపీ ఎంపీలు చేస్తున్న భూ దందాలకు ముఖ్యమంత్రి వత్తాసు పలకడమే ఈ మౌనానికి కారణమని అనుమానం వ్యక్తం చేశారు. రేవంత్ బిల్డర్ల దగ్గర నుంచి చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారని చెప్పారు. అవినీతి వ్యవహారాల మీద నెల రోజుల పాటు వేచి చూస్తామని, అప్పటికీ కేంద్రం స్పందించకుంటే బీఆర్ఎస్ కార్యాచరణలోకి దిగుతుందని ప్రకటించారు. నేషనల్ హెరాల్డ్ విషయంలో ముఖ్యమంత్రిపై విచారణకు ఆదేశించాలని గవర్నర్‌ను కలిసి కోరతామని చెప్పారు. సీఎం విచారణకు హాజరు కావాల్సిందేనని, ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబడాల్సిందేనని, చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.

# కేంద్ర రాష్ట్రాలు కలసికట్టుగా సాగాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆకాంక్షలను నెరవేరుద్దాం" అని రాష్ట్రాలకు ప్రధాని పిలుపునిచ్చారు. భారత్‌లో పట్టణీకరణ శరవేగంగా సాగుతోందని గుర్తు చేశారు. కనుక నగరాలను సుస్థిరాభివృద్ధి, ఇన్నోవేషన్ల కలబోతగా, భవిష్యత్ అవసరాలకు పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం చాలా ఉందన్నారు. "మహిళా శక్తికి మరింత ప్రాధాన్యమివ్వాలి. అప్పుడే మనమంతా ఆశించిన విధంగా దేశప్రగతి సాధ్యపడుతుంది. శ్రామిక శక్తిలో మహిళలను మరింతగా భాగస్వాములను చేయాలి. అందుకు అనుగుణంగా చట్టాలు, విధానాలను రూపొందించుకోవాలి" అని మోదీ చెప్పారు.

**కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు 50 శాతం: సీఎంలు**

కేంద్ర పన్నుల్లో రాష్ట్రాల వాటాను 50 శాతానికి పెంచాలని తమిళనాడు, పంజాబ్ ముఖ్యమంత్రులు ఎం.కె.స్టాలిన్, భగవంత్ మాన్ డిమాండ్ చేశారు. "రాష్ట్రాలకు 41 శాతం వాటా ఇస్తామని మాటిచ్చారు. కానీ 33.16 శాతమే ఇస్తున్నారు. తమిళనాడు దేశంలోకెల్లా అత్యంత పట్టణీకరణ చెందిన రాష్ట్రం. అమృత్ 2.0 పథకం కింద రాష్ట్రానికి ప్రత్యేక పట్టణీకరణ మిషన్‌ను మంజూరు చేయాలని ఎప్పటినుంచో కోరుతున్నాం. నమామి గంగ తరహాలో తమిళనాడులోని కావేరీ, వైగై తదితర నదుల ప్రక్షాళనకు ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేయాలి" అని స్టాలిన్ కోరారు. ఆ ప్రాజెక్టులకు పేర్లను ఇంగ్లిష్లోనే పెట్టాలన్నారు. పంజాబ్‌లో పాకిస్తాన్‌ను ఆనుకుని ఉండే ఆరు సరిహద్దు జిల్లాలకు ప్రత్యేక పారిశ్రామిక ప్యాకేజీ అందించాలని కేంద్రానికి మాన్ విజ్ఞప్తి చేశారు. సరిహద్దు ప్రాంతాల రైతులకు ఇస్తున్న ఎకరాకు రూ.10 వేల పరిహారాన్ని రూ.30 వేలకు పెంచాలన్నారు. సిక్కిం, పశ్చిమబెంగాల్‌లోని సిలిగురిలను కలుపుతూ ప్రపంచస్థాయి జాతీయ రహదారి నిర్మించాల్సిన అవసరం చాలా ఉందని సిక్కిం సీఎం ప్రేంసింగ్ తమాంగ్ అన్నారు. భేటీ వివరాలను నీతి ఆయోగ్ సీఈఓ సుబ్రమణ్యం మీడియాకు వెల్లడించారు. "వ్యవసాయం, విద్య, వైద్య రంగాలపై మరింతగా దృష్టి సారించాలని రాష్ట్రాలకు ప్రధాని సూచించారు. పెట్టుబడులను మరింతగా ఆకర్షించాలని, తద్వారా ఇతోధికంగా ఉపాధి అవకాశాలను సృష్టించాలని, అందుకోసం విధానపరమైన అడ్డంకులను తొలగించుకోవాలని హితవు పలికారు" అని చెప్పారు. భేటీలో పాల్గొన్న సీఎంలు, నేతలు ఆపరేషన్ సిందూర్‌ను ముక్తకంఠంతో సమర్థించారన్నారు. నీతి ఆయోగ్ ఓ 'అయోగ్య' (అసమర్థ) సంస్థ అన్న కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ విమర్శలపై బీజేపీ మండిపడింది. కాంగ్రెస్‌కే చేటు చేసే వివాదాలను సృష్టించడం ఆయన నైజమని ఎద్దేవా చేసింది.

# రైతులెవ్వరు అధైర్య పడొద్దు అండగా మేముంటాం

టొబాకో బోర్డు ఈడి విశ్వశ్రీ, మార్క్ ఫైడ్ రిక్రూమెంట్ స్పెషల్ ఆఫీసర్ కిషోర్, ముఖాముఖి నిర్వహించారు. తొలుత సురవరపల్లి సమీపంలోని నేషనల్ హైవే వద్ద పంట పొలాల్లోనే బల్లి మండెలను మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు గొట్టిపాటి రవికుమార్,ఎమ్మెల్యే ఏలూరి పరిశీలించారు. అనంతరం మార్టూరు పట్టణంలోని నాగరాజు పల్లి రోడ్డు లో గల ఎం ఎల్ ఏ పి )మద్ది లక్ష్మయ్య ఆగ్రో ప్రొడక్ట్స్ ఇండస్ట్రీ )ని సందర్శించారు. మాకు గ్రేడింగ్, ప్యాకింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ముఖాముఖిలో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతుల ఆదుకోవాల్సిన బాధ్యత కంపెనీలు, ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. కంపెనీలు రైతుల శ్రేయస్సు కోసం పనిచేయాల్సిన స్పష్టం చేశారు. నల్లబార్లీ పొగాకు మద్దతు ధరకు కొనుగోలు చేసి రైతాంగానికి అండగా నిలవాల్సిన బాధ్యత కంపెనీలదేనని పేర్కొన్నారు. రైతులు సంతోషంగా ఉండడం కంపెనీలు నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.గతంలో పొగాకు కు మంచి ధరలు పలకడంతో అటు రైతులను ప్రోత్యహించేందుకు కంపెనీలు ఊరురా తిరిగి రైతులను పొగాకు సాగుచేసేలా ప్రోత్యహించారని గుర్తు చేశారు. గతంలో వేల కోట్లు లాభాలు ఆర్జించిన కంపెనీలు ఇప్పుడు నష్టాల్లో ఉన్న రైతులను ఇబ్బందులు పెట్టడం కరెక్ట్ కాదన్నారు. కంపెనీలు పద్ధతి మార్చుకోవాల్సినదేనని పంట కొనుగోలు చేయకుంటే ఇబ్బందులు తప్పుగా హెచ్చరించారు.75 మిలియన్ కిలోల పొగాకు ఉత్పత్తి అయిందని ప్రతి చివరి ఆకు వరకు కొనుగోలు చేయాల్సిన స్పష్టం చేశారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, యువ నాయకుడు లోకేష్ ఎప్పుడు లేనివిధంగా దినిపై ఎక్కువగా దృష్టి పెట్టారన్నారు.అవసరమైతే ప్రభుత్వమే డబ్బులు వెచ్చించి రైతులను ఆదుకోవాలనే భావనలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని చెప్పారు.

అందుకే రైతుల సమస్యలను పరిస్కరించేందుకు ఇటు ప్రభుత్వం రైతులు అటు వ్యాపారులు అందరం కూర్చుని ముఖాముఖి గా చర్చిస్తే సమస్యను పరిస్కరించవచ్చనే భావనలో తమ ప్రభుత్వం ఉందని అందుకే ఈ సమావేశం నిర్వహించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో గత పాలన చేసిన పాలకులు ఊకదంపుడు మాటలు మాట్లాడుతున్నారన్నారు. ధరల స్థిరీకరణ నిది కేటాయిస్తామని చెప్పి చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు.మేము అధికారంలోకి వచ్చిన తర్వాత స్థిరీకరణ నిధిని గత ప్రభుత్వం ఎక్కడ కేటాయించిందో పరిశీలిస్తే నాకు ఎక్కడా కనపడలేదన్నారు..మేము అధికారంలోకి వచ్చిన తర్వాత ఉల్లిపాయలు, టమోటా రైతులకోసం స్థిరీకరణ నిదిని ఏర్పాటు చేసి ఆదుకున్నామని పేర్కొన్నారు. రైతులకు హామి ఇచ్చి ఒప్పందం చేసుకుని గిట్టుబాటు ధరలు కల్పించక పోవడం పై పొగాకు కంపెనీల ప్రతినిధులను మంత్రి అచ్చెన్నాయుడు నిలదీశారు.మీకు ఆ పరిస్థితి ఎప్పటికీ రానివ్వం అని భరోసా ఇచ్చారు.కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు ఈ ప్రభుత్వం ముందుంటుందన్నారు. వచ్చే సీజన్ నుండి ప్రాంతాలకు అనుగుణంగా వ్యవసాయ పంటలను డివైడ్ చేసి ప్రాధాన్యత కల్పించేలా రైతులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు.

పంటల మార్పిడి కి రైతులు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నామన్నారు.ప్రస్తుతం జరుగిన మీటింగ్ చాలా ప్రాధాన్యత కలదన్నారు. కాబట్టి దీనిపై వ్యాపారస్తులు సీరియస్ గా దృష్టి పెట్టి రేపటి నుండి కొనుగోలు మెదలు పెట్టాలన్నారు. లేదంటే సిఎం చంద్రబాబు ఆధ్వర్యంలో మీటింగ్ ఉంటుందని అదే జరిగితే చాలా సీరియస్ గా ఉంటుందని మంత్రి అచ్చెన్న హెచ్చరించారు.కాబట్టి కంపెనీలు పరిస్థితి అంతవరకు తెచ్చు కోకుండా కంపెనీలు కొనుగోల్లు చేసేలా వ్యవహరించాలని కోరుతున్నానని చెప్పారు.నేను రైతులకు మాట ఇస్తున్న మెదటి గ్రేడ్ కు క్వింటాకు 12వేలు గిట్టుబాటు ధరలు లబించేలా ప్రతి రైతుపండించిన చివరి ఆకు వరకు కొనుగోలు చేపిస్తామని హామీ ఇస్తున్నామన్నారు.రైతులు ఎవ్వరూ కూడా ఆవేధనలో ఆత్మహత్యలు చేసుకోవద్దన్నారు.మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం రైతన్నల ప్రభుత్వం అన్నారు. మీరు రైతులను ఆదుకుంటే ప్రభుత్వం నుండి మీకు ఏవిధంగా సహాయం అందించాలో అందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.అవసరమైతే ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సహాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.అందరూ సమన్వయంతో పనిచేసి రైతులను పరిశ్రమలు ఆదుకుందామన్నారు. రైతుల వద్ద నిల్వ ఉంటే దెబ్బతిని ఆకాశం ఉందని మీరే కొనుగోలు చేసి ప్రాసెసింగ్ చేయాలన్నారు.


**కంపెనీలే రైతులను ఆదుకోవాలి...**

రైతులు తీవ్రంగా నష్ట పోతున్న సమయంలో కంపెనీలు ఉలుకూపలుకు లేకుండా పోతున్నాయని, సమస్యను శత్రువుల చూడొద్దని రైతులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని ఈ సంఘటన చాలా బాధాకరమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. కొన్ని కంపెనీలు రైతుల వద్దకు వచ్చి విస్తారంగా సాగు చేయాలని పంటను దగ్గరుండి మేమే కొనుగోలు చేస్తామని చెప్పి భరోసా ఇచ్చి అత్యధిక సాగు చేసేలా మాయమాటలు ఎక్కువ విస్తీర్ణంలో రైతులు పొగాకు సాగు చేశారని తీరా దిగుబడి వచ్చే సమయంలో వాక్కు కంపెనీలు కనీసం రైతుల ఫోన్లు ఎత్తని పరిస్థితి నెలకొందన్నారు. పంటలు కొనుగోలు చేయక రైతులు డీల పడిపోతున్నారని , చిన్న సన్నకారు రైతులు కౌలు రైతులు అత్యధికంగా ఉన్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చి పంటలు సాగు చేసి అప్పులు ఊబిలో కూరుకుపోతున్నారని ఎమ్మెల్యే ఏలూరి ఆవేదన వ్యక్తం చేశారు. లాభాలు వచ్చినప్పుడే సంతోషంగా ఉండటం కాదు రైతులు కష్టాల్లో ఉన్న సమయంలో రైతులను కంపెనీలు ఆదుకోవాలని ఎమ్మెల్యే ఏలూరి సూచించారు. భవిష్యత్ లో రైతులకు మద్దతు ధర ఇస్తామనీ ఒప్పందం చేసుకోని మోసం చేసిన ఇటువంటి కంపెనీల పై చర్యలు తీసుకుంటామన్నారు.

# 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యాలతో జాతీయ అభివృద్ధికి ఏపీ దోహద పడుతుందని తెలిపారు. 'వికసిత్ భారత్ 2047' సాకార పథంలో ఆంధ్రప్రదేశ్ ముందుందని పేర్కొన్నారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. పీ 4 ద్వారా ఈ లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలోని 'భారత మండపం'లో శనివారం ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన నీతీ ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశంలో సీఎం చంద్రబాబు ఏపీ అభివృద్ధిపై నివేదిక సమర్పించారు. వృద్ధిరేటు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, రెండు, మూడో శ్రేణి నగరాల అభివృద్ధి వంటి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను ప్రస్తావించారు. డిజిటల్ గవర్నెన్స్‌లో గూగుల్ ఏఐ టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ సృష్టిస్తున్నామని చంద్రబాబు వివరించారు. టాటా ఇన్నొవేషన్ హబ్, ఏఐ ఆధారిత పాలన ద్వారా ఏపీ స్టార్టప్‌లకు, ఉద్యోగ సృష్టికి మార్గదర్శకంగా మారిందని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ, అభివృద్ధి వికేంద్రీకరణ, మిషన్ కర్మయోగి వంటి కార్యక్రమాల ద్వారా సమగ్రాభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ సాధిస్తోందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో పదో స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరుకుందని, త్వరలోనే మూడో స్థానానికి వెళ్తుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తంచేశారు. డిజిటల్ ఇండియా,



జీఎస్టీ, స్టార్టప్ ఇండియా, పీఎం గతిశక్తి, జల్‌జీవన్ మిషన్ వంటి జాతీయ సంస్కరణలు అభివృద్ధికి దోహదం చేశాయని వివరించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ప్రతి కుటుంబానికి అందుతున్న లబ్ధిని ఏపీ ప్రభుత్వం డిజిటల్‌గా ట్రాక్ చేస్తోందన్నారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఆంత్రప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపునకు కృషి చేస్తున్నామని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎ సఎంఈ పార్కులు, వన్ డిస్ట్రిక్ట్- వన్ పార్క్‌ను ప్రవేశపెడుతున్నామని చంద్రబాబు వివరించారు. పహల్గాం ఉగ్రదాడిలో మరణించినవారికి నీతీ ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. మోదీ ధీరత్వం, అద్భుత నాయకత్వంతోనే 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని కొనియాడారు. యుద్ధ వాతావరణం నెలకొన్న సంక్షోభ సమయంలో ప్రధాని మోదీ ధైర్యంగా నాయకత్వం వహించారని సీఎం ప్రశంసించారు. నీతీ ఆయోగ్ సమావేశంలో ఏపీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను బ్లూ ప్రింట్ (ప్రణాళిక) ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు.

# నిషేధిత భూములకూ ప్రత్యేక పోర్టల్

(మొదటి పేజీ తరువాయి)

నిషేధిత జాబితాలో ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లో హైదరాబాద్‌లోని రిజిస్ట్రేషన్ శాఖ ప్రధాన కార్యాలయంలో తెలిసిపోయేలా ఆన్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసినట్లు అధికారులపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధిత భూములు, రిజిస్ట్రేషన్ల స్లాట్ బుకింగ్, గ్రామ పాలనాధికారుల పరీక్ష తదితర అంశాలపై శనివారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ పాలనాధికారుల ఎంపిక కోసం ఆదివారం నిర్వహించనున్న పరీక్షకు 5వేల మంది హాజరుకానుండగా, 33జిల్లా కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. వీలైనంత త్వరగా వీరి సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్‌బుకింగ్ అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు స్లాట్‌బుకింగ్ ద్వారా 36వేల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్లు అధికంగా జరిగే పటాన్‌చెరు, యాదగిరిగుట్ట, గండిపేట, ఇబ్రహీంపట్నం, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



# అక్రమ సంబంధం అనుమానంతో సన్నిహితుని హత్య

## కిడ్నాప్ దాడి.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో హత్య...

## ఇద్దరు ముద్దాయిల అరెస్టు...డి.ఎస్.పి ఆర్ జి జయసూర్య

**భీమవరం , వజ్రభారతి, మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు, దొంగతనం చేశాడు అన్న అనుమానంతో వై. కోటేశ్వరరావు( బాబీ) అనే బొమ్మల వ్యాపారి, ఆటో డ్రైవర్ తనకు సన్నిహితుడిగా ఉండే మరో ఆటో డ్రైవర్ కాటూరి దుర్గారావు (28) ను హత్య చేశాడని భీమవరం డిఎస్పి రావూరి గణేష్ జై సూర్య తెలిపారు శనివారం ఉదయం భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో వన్ టౌన్ సీఐ నాగరాజు, ఎస్సై కృష్ణాజీ తో కలసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాటూరి దుర్గారావు హత్యకు సంబంధించి వివరాలను తెలియజేశారు.హత్యకు వినియోగించిన రాడ్ ను, సుత్తిని ,సంచిని, మృతుడి సెల్ ఫోన్ ను ఈ సందర్భంగా ప్రెస్ మీట్ లో ప్రదర్శించారు. భీమవరం మూడవ పట్టణం చినరంగనిపాలెంలో ఉండే మృతుడు దుర్గారావు ఈనెల నాలుగవ తేదీ నుండి కనిపించకుండా పోయాడని తమకు లభించిన సమాచారం మేరకు కాటూరి దుర్గారావు సోదరుడు కాటూరి నాగరాజు ను పోలీస్ స్టేషన్ కు పిలిపించి మాట్లాడడంతో తన సోదరుడు దుర్గారావు అదృశ్యంనకు సంబంధించి నాగరాజు తమకు ఈనెల 21వ తేదీన వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడన్నారు. హత్యకు గురైన దుర్గారావు ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ ఉంటాడని కొన్ని సంవత్సరాల క్రితం అతని భార్య దుర్గారావును విడిచిపెట్టి పుట్టింటికి వెళ్ళిపోయిందని అప్పటి నుండి మృతుడు ఒంటరిగానే ఉంటున్నాడని డిఎస్పీ తెలిపారు. ఈ మధ్య కాలంలో రెండు సంవత్సరాల క్రితం దుర్గారావుకు అదే ప్రాంతంనకు చెందిన యల్లా కోటేశ్వరరావు ( బాబీ)తో పరిచయం ఏర్పడిందని బాబీ కూడా ఆటోడ్రైవర్ అని వివిధ సంతలు ,తిరునాళ్ళలో బొమ్మల వ్యాపారం చేస్తూ ఉంటాడని తెలిపారు కోటేశ్వరరావు కూడా తన మొదటి భార్య నుండి విడిపోయాడని అనంతరం షేక్ మేరీని వివాహం చేసుకున్నాడన్నారు. మొదటి భర్త వలన కలిగిన ఇద్దరు సంతానం మేరీకి ఉన్నారన్నారు .ఒక కుమారుడికి 17 సంవత్సరాలు ,మరో కుమారుడికి 15 సంవత్సరాలని



అయితే వారు తల్లితో ,సవతి తండ్రితో కలిసి చినరంగనిపాలెంలో ఉంటున్నారని డిఎస్పి జై సూర్య తెలిపారు. ఈనెల 4వ తేదీన ఫిర్యాది నాగరాజు తన భార్యకు దశదినకర్మ జరుగుతున్న సందర్భంగా యల్లా కోటేశ్వరరావు అతని కుమారుడు జాన్ లు అక్కడికి వచ్చి దొంగతనం ఆరోపణలతో దుర్గారావును వారితో పాటు తీసుకెళ్లారన్నారు. దుర్గారావును తమ నివాసమునకు తీసుకువెళ్లి అదే రోజు ముద్దాయిలు దుర్గారావు పై తీవ్రంగా దాడి చేశారన్నారు. దుర్గారావు కాళ్లు చేతులు కట్టేసి నోటిలో గుడ్డలు పెట్టి ఎరువుల సంచులతో కుట్టిన పెద్ద సంచిలో అతనిని ఉంచి 4 వ తేది రాత్రి ఆటోలో దుర్గారావు ను ముద్దాయి సొంత ఊరు అయిన రావులపాలెం సమీపంలోని వెదురేశ్వరం తీసుకు వెళుతూ మార్గ మద్యంలో దుర్గారావు చనిపోయి ఉంటాడని అతనిని ఎక్కడో ఒకచోట పడవేద్దామని ముద్దాయిలు అనుకున్నారన్నారు వెదిరేశ్వరం వద్దకు వెళ్లి ముద్దాయిలు దుర్గారావు చనిపోయాడో లేదో చూద్దాం అని ఆటోలో వెనుక ఉన్న సంచిని చూడగా దుర్గారావు చావకుండా ఇంకా కొట్టుకుంటూ శబ్దాలు చేస్తూ ఉన్నాడని దీంతో ముద్దాయిలు అక్కడ ఆ సంచిని విప్పి దుర్గారావు నోటిలో గుడ్డలు బాగా కుక్కి అరవకుండా నోటికి తాడు కట్టి సంచి మూతిని మరల గట్టిగా బిగించి కట్టి ఆటో కేసి బలంగా సంచిని కొట్టారన్నారు ఆ దెబ్బతో దుర్గారావు చనిపోయాడని దీంతో దుర్గారావు శవాన్ని ముద్దాయిలు వెదిరేశ్వరం తమ సొంత ఇంటికి తీసుకువెళ్లి అక్కడ శవాన్ని చిన్నగా వంచి తాడుతో కట్టి ఇంకొక సంచిలో మూటగట్టి శవాన్ని మొదటి ముద్దాయి కోటేశ్వరరావు మూడో ముద్దాయి మోటార్ సైకిల్ పై జొన్నాడ గ్రామంలోని కోటిపల్లి కాలువ వద్ద కు తీసుకువెళ్లి అక్కడ ఉదయ్ డన్ రిసార్ట్స్ దగ్గరలో శవాన్ని మూటతో సహా కోటిపల్లి కాలవలో పడవేసి ఇంటికి వచ్చేసారన్నారు . తాము మృతదేహాన్ని గుర్తించి మృతదేహం దొరికిన ప్రదేశం లోనే పంచనామా, పోస్టుమార్టం నిర్వహించామన్నారు. ప్రథమ ముద్దాయి యల్లా కోటేశ్వరరావు అలాగే హత్య తో ప్రమేయం ఉందని భావించిన షేక్ మేరీని అరెస్టు చేసామన్నారు. మూడవ ముద్దాయి మైనర్ కావడంతో దానికి సంబంధించి విచారణ చేస్తున్నామని డిఎస్పి జయ సూర్య తెలియజేశారు.



# సర్పంచ్ నక్కా శ్యామల సోని శాస్త్రి అధ్యక్షతన యోగ పై అవగాహన

**పెనుగొండ , వజ్రభారతి, మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భముగా రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 21 నుండి జూన్ 21 తేదీ వరకు యోగా మాసోత్సవ సందర్భంగా బీసీ కమ్యూనిటీ హాలులో సర్పంచ్ నక్కా శ్యామల సోని శాస్త్రి అధ్యక్షతన యోగ కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో యోగ పై ప్రజలకు అవగాహనా కల్పిస్తూ సర్పంచ్ నక్కా శ్యామలా సోనీ శాస్త్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి రోజు యోగ చేయడం వలన ఆరోగ్యంతో పాటు మనసు ఆహ్లాధకారంగా ఉంటుందని చెప్పారు.గ్రామ ప్రజలు అందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా సూచించారు .ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు , గ్రామప్రజలు , పంచాయతి సిబ్బంది ,పంచాయతీ కార్యదర్శి టి. రత్నాకరరావు , తదితరులు పాల్గొన్నారు

# నేడు అమలాపురండిపో నుండి కాళేశ్వరం పుష్కరాలకు స్పెషల్ బస్సు



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్రభారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు మే 24: కాళేశ్వరం పుష్కరాలకు అమలాపురం డిపో నుండి బస్సు లు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ప్రయాణికులు నుండి మంచి స్పందన వస్తున్నందున అర్ టి సి ప్రత్యేకంగా శ్రద్ద తో బస్సు లను ఏర్పాటు చేస్తోంది దానిలో భాగంగా ఈ రోజు అనగా శనివారం సాయంత్రం ఇంద్ర ఏసీ బస్సు ఏర్పాటు చేయడం అయినది అని డిపో మేనేజర్ చల్లా. సత్యనారాయణ మూర్తి తెలియజేసారు. అడ్వాన్స్ రిజర్వేషన్ పూర్తి కాగా, బస్సు లో ఇంకా కేవలం పది సీట్స్ మాత్రమే ఖాళీగా ఉండటం జరిగిందని, ప్రయాణికులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని అయన తెలిపారు. మరిన్ని వివరాలకు రిజర్వేషన్ కౌంటర్ ఇంచార్జ్ ఎన్. వరహాల బాబు సెల్ నెంబర్ 9676266777 సంప్రదించ వలసింది గా తెలియజేసారు...

## ఎమ్మెల్యే సత్యప్రభ రాజా జన్మదినం సందర్బంగా యాచుకులకు దుప్పట్లు పంపిణీ చేసిన గవిరెడ్డ్ గురునాద్



**రౌతులపూడి, వజ్రభారతి ప్రతినిది సలీమ్, మే 24:** ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన అనంతరం జరిగిన వరుపుల సత్యప్రభ రాజా మొదటి పుట్టినరోజు వేడుకలు అభిమానులు,కార్యకర్తలు,కూటమి శ్రేణులు ఘనంగా నిర్వహించారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,రౌతులపూడి మండలం ఎ మల్లవరం గ్రామానికి చెందిన నియోజకవర్గ తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడు,కాకినాడ పార్లమెంట్ ఎక్స్ఆఫీషియో మెంబెర్,దివంగత నేత వరుపుల రాజా వీరాభిమాని గవిరెడ్డి గురునాధ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్యప్రభ రాజా పుట్టినరోజు సందర్బంగా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరంలో ఉన్న 50 మంది యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసారు.ముందుగా సత్యదేవుని తొలి పావంచా వద్ద గురునాధ్, ఎమ్మెల్యే సత్యప్రభ పేరు మీద వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆమె మరెన్నో పుట్టినరోజు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం ఆనందంగా ఉందన్నారు.

# మహిళ పోలీసులకు బాల్యవివాహాల నిషేధ చట్టం

**ఫోక్సో చట్టం , వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మహిళా , శిశు సంక్షేమ , సాధికారత అధికారిణి బి.సుజాతరాణి**


**పెనుమంట్ర, వజ్రభారతి, మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** పెనుమంట్ర ప్రాజెక్ట్ కార్యాలయంలో శనివారం గ్రామీణ మహిళ పోలీస్ లకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా మహిళా , శిశు సంక్షేమ , సాధికారత అధికారిణి బి.సుజాతరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుజాతరాణా మాట్లాడుతూ మహిళ పోలీసులకు బాల్యవివాహాల నిషేధ చట్టం , ఫోక్సో చట్టం ,పోష్ (పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నుండి రక్షణ చట్టం ) చట్టాలు,బాలల హక్కులు, చట్టాలు గురించి వివరించారు. అదేవిధంగా కిషోరి వికాసం కార్యక్రమంలో సింగిల్ పేరెంటు అయినా బాలురను బాలికలను జి ఎం ఎస్ కే లు గుర్తించి కిషోరి వికాసం గ్రూపులలో చేర్చాలని తెలియజేశారు .కిషోరి వికాసం కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలను సమ్మర్ క్యాంపెనింగ్ ప్రోగ్రాంల గురించి గ్రామీణ మహిళా సంరక్షణ కార్యదర్శులతో చర్చించారు. విలేజ్ లెవెల్ చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీలు ప్రతినెల మొదటి శుక్రవారం , మూడవ శుక్రవారం సమావేశాలు ఏర్పాటు చేసుకొని వలనరబుల్ చిల్డ్రన్ ని గుర్తించాలని తెలియజేశారు. మీటింగ్ మినిట్స్ అన్నీ కూడా క్వాలిటీగా ఉండాలని కమిటీ సభ్యులు 11 మంది కూడా యాక్టివ్గా ఉంటూ




వల్నరబుల్ చిల్డ్రన్ ని డ్రాప్ అవుట్ చిల్డ్రన్ ని గుర్తించి స్కూల్ రియాన్రోల్మెంట్ చేయాలని జిఎంఎస్కే లకు తెలియజేశారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లిన వారి పిల్లలను గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించాలని తెలిపారు . కిషోరి వికాసం కార్యక్రమాలకు ఎక్కువమంది కిషోరి బాలికలు సమ్మర్ క్యాంపెనింగ్ ప్రోగ్రాంలో హాజరయ్యేలా చూడాలని తెలియజేశారు. బాల్య వివాహాల పట్ల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బాల్య వివాహం వలన కలిగే నష్టాలను తెలియజేసి బాల్య వివాహాలు జరగకుండా చూడాలని జిఎంఎస్కే లకు తెలియజేశారు. ఒకవేళ బాల్య వివాహం జరిగితే జీరో ఎఫ్. ఐ. ఆర్ చేయించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఏ కృష్ణకుమారి, ప్రొడక్షన్ ఆఫీసర్ మమత , సోషల్ వర్కర్ స్వప్న , ఆచంట , పెనుగొండ , పెనుమంట్ర గ్రామీణ మహిళా పోలీస్ లు , సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాట్రేనికోన మండలం పల్లంకురు బస్టాండ్ ఆవరణలో అరుదైన ఆకృతి తో నిర్మించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ...

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్రభారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు మే 24 ముమ్మిడివరం నియోజకవర్గం. కాట్రేనికోన మండలం పల్లంకురు బస్టాండ్ ఆవరణలో అరుదైన ఆకృతి తో నిర్మించిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ... డాక్టర్ అంబేద్కర్ మనవడు యశ్వంత్ భీమారావు అంబేద్కర్ వేలాదిమంది అంబేద్కర్ అనుచరులు మధ్య ఘనంగా ఆవిష్కరించారు... అంబేద్కర్ లక్ష్యం గమ్యం వైపు అందరూ ప్రయాణం చేయాలి : యశ్వంత్ భీమరావు అంబేద్కర్.. ఆయన ప్రసంగాలు ఆయన చూపిన మార్గంలో అందరూ ప్రయాణం చేయాలన్న యశ్వంత్ భీమారావు అంబేద్కర్.. అంబేద్కర్ కొందరు వాడే అని కొందరు అంటారు కాని అందరికీ పురుషులతో సమానంగా స్త్రీలకు హక్కులు కల్పిన నేత అంబేద్కర్.. అంబేద్కర్ ఐదు మంత్రి పదవులు చేశారు కానీ అప్పటి నెహ్రూ ప్రభుత్వం ఆర్థిక శాఖ ఇవ్వలేదన్న యశ్వంత్ భీమారావు అంబేద్కర్. నేడు మన దేశం తో పాటు ప్రపంచ దేశాల్లో అంబేద్కర్ ని కొని ఆడుతుంటే ఇక్కడ మాత్రం అంబేద్కర్ విగ్రహాలకు అవమానాలు ఎందుకు జరుగుతున్నాయి.. అంబేద్కర్ అంటే ఎందుకు మీకు భయం అన్న యశ్వంత్ భీమారావు అంబేద్కర్.. అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుని రాజ్యాధికారం వైపు అట్టడుగు వర్గాల ప్రజలు ప్రయాణించాలన్నారు.. అనంతరం పలువురు కళాకారులు అంబేద్కర్ పాటలతో సభకు ఉత్తేజపరిచారు... ఈ



కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, మాల్ కార్పొరేషన్ డైరెక్టర్ చెల్లి అశోక్, నాగిడి నాగేశ్వరరావు, ఇసుక పట్ల వెంకటేశ్వర్లు, ఆర్పిఐ నాయకులు డిబిలోక్, ఇసుక పట్ల రవిబాబు, స్థానిక సర్పంచ్



నాతి అలివేణి మంగతాయారు, విగ్రహ దాత భూపతి రాజు శివకుమార్ వర్మ( గబ్బర్ సింగ్ ) తో పాటు అధిక సంఖ్యలో మహిళలు, యువత, అంబేద్కర్ యువజన సంఘాలు పాల్గొన్నారు.

# వెనకబడి ఉన్న బాలలను గుర్తించి గుర్తింపు కార్డు

**ఆధారు కార్డులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కె.కె.వి.బుల్లి కృష్ణ**






ఏలూరు, వజ్రభారతి, మే 24 : సామాజికంగా వెనకబడి ఉన్న బాలలను గుర్తించి గుర్తింపు కార్డు, ఆధారు కార్డులు మంజూరు చెయ్యాలని సంబంధిత అధికారులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కె.కె.వి.బుల్లి కృష్ణ ఆదేశించారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్చార్జి కార్యదర్శి మరియు ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) కె.కె.వి.బుల్లి కృష్ణ శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని సంబంధిత అధికారులతో సామాజికంగా వెనుకబడిన, అనాధ బాలలకు ఆధారు కార్డు రిజిస్ట్రేషన్లు మరియు న్యాయ సాధికారిత అనే అంశంపైన అవగాహన సదస్సును జిల్లా న్యాయ సేవాధికార సంస్థ భవనంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి కార్యదర్శి కె.కె.వి.బులి కృష్ణ మాట్లాడుతూ జాతీయ న్యాయసేవాధికార సంస్థ న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు బాలలు అందరికీ గుర్తింపు కార్డును కలిగి ఉండాలని అన్నారు.అందులో భాగముగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో అనాధ మరియు సామాజికంగా,ఆర్థికంగా వెనకబడి గుర్తింపు కార్డు లేని బాలలను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు, ఆధార కార్డులు ఇప్పించవలసిందిగా ఆదేశించారని అందులో భాగంగా సంబంధిత అధికారులతో ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ ప్రక్రియకు న్యాయ,రెవెన్యూ, వైద్య శాఖలు మరియు పానల్ లాయర్లు,పారా లీగల్ వాలంటీర్లతో కమిటీ (ఎస్ఏఏటిఐ)ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కమిటీ జిల్లాలోని వివిధ ప్రదేశాలలో సర్వే నిర్వహించి ఆధారు కార్డు లేని బాలలను గుర్తించి వారికి ఆధారు కార్డులను నమోదు ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ ప్రక్రియ నాలుగు దశలుగా జరుగుతుందని అనగా కమిటీ ఏర్పాటు చేయటం,ఆధారు కార్డు లేని అనాధ బాలలను గుర్తించడం,రిజిస్ట్రేషన్ చేయడం, గుర్తింపు కార్డులను జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. కావున సంబంధిత అధికారులు న్యాయ సేవాధికార సంస్థ సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియలో భాగంకావాలని సూచించారు. అలాగే ఈనెల 25 వ తేదీ జాతీయ తప్పిపోయిన పిల్లల దినోత్సవం సందర్భంగా సంబంధిత అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.ప్రస్తుత సమాజంలో బాలల అక్రమ రవాణా పెరిగి పోయిందని కావున ఆయా శాఖల దృష్టికి వచ్చిన ఫిర్యాదు విషయాలలో అలసత్వం వహించరాదని,అవసరమైన పక్షంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ న్యాయ పరమైన సలహాలను, సూచనలను అందిస్తుందని తెలిపారు.న్యాయశాఖ మరియు ఇతర విభాగాలు సమన్వయంతో పనిచేసిన ఈ సమస్యను అధికమించవచ్చని కావున పోలీసు, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారు అలాగే సిడబ్ల్యుసి వారు ఈ బాలల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా న్యాయశాఖ అధికారులు సంయుక్తముగా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చును అని న్యాయమూర్తి సూచించారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారిని శారద,జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సి. హెచ్.సూర్య చక్రవేణి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ రాజేష్, డి.ఎం.అండ్ హెచ్.ఓ. నోడల్ ఆఫీసరు డాక్టరు నరేంద్ర, పోలీసు అధికారులు, సిడబ్ల్యుసి సభ్యులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రప్రభుత్వ పెన్షన్ నర్స్ అసోసియేషన్ కార్యవర్గ సమావేశం



**తాడేపల్లిగూడెం , వజ్రభారతి, మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** రాష్ట్రప్రభుత్వ పెన్షన్ నర్స్ అసోసియేషన్ తాడేపల్లి గూడెం యూనిట్ సంఘ భవనములో కార్యవర్గ సమావేశం అసోసియేట్ ప్రెసిడెంట్ కె.బాలకృష్ణ అధ్యక్షతన వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులు నూతనంగా కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి అవుతున్న ఏఒక్క సమస్య పరిష్కారం కాలేదు ఆవేదన వ్యక్తంచేశారు.ఇ.హెచ్.ఎస్ కార్డు లోపై అన్ని రకాల రోగాలకు ఉచిత వైద్య సదుపాయాలు లేవని , కానీ ప్రిమియములు నెల వారి పెన్షన్ స్ వసూళ్లు చేస్తూనే ఉన్నారని తెలిపారు. మెడికల్ రీయింబర్స్మెంట్ పరిధిని రూ 2లక్షల నుండి 5లక్ష వరకు పెంచలేదని తెలిపారు . హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్య సదుపాయాలు చేయమని నిరాకరణ చేస్తప్రభుత్వము నుండి వారికి చెల్లిం చవలసిన సొమ్ము చెల్లించంలేదని తెలుపుతున్నార. లని సంఘ ముఖ్య సలహాదారు మాట్లాడుతూ తెలియజేసారు. జూలైట్కు ఒకటో తేదీ నుంచి నేటి వరకు డి.ఆర్.చెల్లించవలసిన బకాయిలు. 11వ.పిఆర్సిబకాయలు ,2022 జనవరి ఒకటో తేది నుండి తగ్గించిన అడిషనల్ కోంటమ్ పునరుద్ధరణకు చర్యలు 12వ.పి.ఆర్సికి కమీషన్ ఏర్పాటు 30పరసెంటు ఇంటిరీయమ్ రిలీఫ్ ప్రకటించి చెల్లించాలని చాలా పర్యాయాలు ప్రభుత్వం వారిని కోరకొన్నా , కనీసము ఏడాది పూర్తి అయ్యే శుభం సందర్భంలోనై నయినా మాకనీసకోర్కెలు కోన్నింటినైననూ సానుభూతి తో ప్రభుత్వం వారు తీరుస్తారని లో ఉన్న ఆశా భావం తో వున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వై.వి సత్యనారాయణ , గరికపాటి సుబ్రహ్మణ్య శర్మ . ఎం.డి.మస్తాన్ ,ఎం అర్జునరావు వి.విశ్వంరాజు , కె.వెంకటేశ్వరావు , ఓ.క్రుష్ణకుమారి ,వి.ఎస్.ఎన్ . మూర్తి ,ఎం.డి.బాషా ,వంగపండు రాంమోహన్ రావు, కె.సత్యనారాయణ , పి.నాగరాజు , జీవి.రంగారావు , సిహ్ చ్ . రామలక్ష్మి , పి.వెంకటపాపారావు, దాసం వెంకట రమణ , పి.రామక్రుష్ణ ,ఐ.వి.ప్రసాదరాజు తదితర సభ్యులు పాల్గొన్నారు.



## శ్రీ రంగనాధరాజు కు అభిమానులు తెలిపిన నియోజకవర్గ కార్యకర్తలు

పోడూరు, వజ్రభారతి,మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : వై .ఎస్. ఆర్. సి. పార్టీ అడ్వైజర్ కమిటీ (పిఏసి) మెంబర్ గా నియమితులైన మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాధరాజు కి నియోజకవర్గ వైసీపీ నాయకులు అభినందనలు తెలిపారు . శనివారం తూర్పుపాలెం లోని వైసీపీ కార్యాలయం లో శ్రీ రంగనాధరాజు కి పూలమాలలు వేసి సన్మానించారు.రాష్ట్ర స్థాయిలో ఆచంట నియోజకవర్గానికి తగిన గుర్తింపునివ్వడం అభినందనీయమన్నారు.

## ఇటీవల స్వర్గస్తులైన మునిసిబు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసన సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు



**పెనుగొండ , వజ్రభారతి, మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ఇలపర్రు గ్రామంలో. పెన్మెత్స వెంకట సత్య సూర్య గోపాల రాజు (మునిసిబు) ఇటీవల స్వర్గస్తులైన్నారు. వారి కుటుంబన్ని ఆచంట నియోజకవర్గ మాజీ మంత్రి , మాజీ శాసన సభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు ప్రగాఢ సానుభూతి తెలిపారు .ఈ కార్యక్రమంలో పులిదిండి వేంకటేశ్వరావు , వేగిరాజు శ్రీనివాసురాజు, చేకూరి నరసింహ రాజు , దిడ్ల. వెంకట్రావు ,కోలాటి శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు .



## 276 జిఓ తో 108 ఉద్యోగులు కు కూటమి ప్రభుత్వం భరోసా: ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసు

**తాడేపల్లిగూడెం, వజ్రభారతి, మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** 276 జిఓ తో 108 ఉద్యోగుల కుటుంబాలకు కు కూటమి ప్రభుత్వం భరోసా ఇచ్చినందుకు సీఎం చంద్రబాబు కు నా మీ తరఫున ధన్యవాదలు తెలుపుతున్నాను అని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసు తెలిపారు.తాడేపల్లిగూడెం భవన కార్మిక భవనం లో 108 ఉద్యోగులు విజయోత్సవ సభను నీలపాల దినేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బోలిశెట్టి శ్రీనివాసు, జనసేన యువనాయకులు బొలిశెట్టి రాజేష్ పాల్గొన్నారు. కరోనా కష్టకాలం లో సేవ చేసిన 108 ఉద్యోగులను సాల్వాలతో సత్కరించి సన్మానించారు.ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసు మాట్లాడుతూ 276 జిఓ వల్ల 108 ఉద్యోగులకి ప్రభుత్వ నియామకాల్లో 15 శాతం వెయిటేజీ కల్పించింది అని దీనిపై ఉద్యోగస్తులు ఆనందం వ్యక్తం చేశారని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం లో 108 ఉద్యగులును చాలా ఇబ్బంధలు కు గురి చేశారు, కాని ఈ ప్రభుత్వం లో ఉద్యోగులు ను భరోసా కల్పించింది అని తెలిపారు, ఈ మంచి ప్రభుత్వనికి మీరు కూడ అండగా ఉండాలి అని తెలిపారు. ఈ ప్రభుత్వం ప్రజలు కోసమే పనిచేస్తుంది, మా కుటుంబాలు ఎదుగుదలకు పని చెయ్యదు ఇది మంచి ప్రభుత్వం కదా అని అయిన తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ని ప్రధమ చికిత్స చేసి ప్రాణాలు కాపాడుతున్న 108 ఉద్యోగులు దేవుడు తో సమానం, మీకు ఎలాంటి ఇబ్బందులు అయిన ఉంటే నా దృష్టికి తీసుకువస్తే అసెంబ్లీ లో నా మీ తరఫున గళం విప్పుతాను అని తెలిపారు.



## పర్వత సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు

శంఖవరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ m. రాజశేఖర్) మే, 24: ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజల గుండెల్లో టిడిపి నేత దివంగత వరుపుల రాజా సుస్థిర స్థానం సంపాదించుకున్నారని,అకాల మరణంతో రాజా మరణించిన తర్వాత రాజా సతీమణి వరుపుల సత్య ప్రభ కష్టకాలంలో పార్టీ అప్పగించిన బాధ్యతలను తీసుకుని భర్త మంచితనం,ప్రజల అభిమానం తోడవడంతో ఎమ్మెల్యేగా గెలుపొందారని,ఆమె ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత కుటుంబ బాధ్యతలను కూడా పక్కనపెట్టి నిస్వార్ధంగా తన భర్తను నమ్ముకున్న కార్యకర్తలను ప్రజలను కాపాడుకుంటూ మంచి పరిపాలన దక్షురాలిగా పేరొందారని పత్తిపాడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం శంఖవరంలో పర్వత సురేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఆమె జన్మదినం వేడుకలు ఘనంగా జరిపారు.కార్యకర్తల సమక్షంలో పర్వత సురేష్ కేక్ కట్ చేశారు.ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా పర్వత సురేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా వరుపుల సత్య ప్రభ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని,రాష్ట్రంలో,నియోజకవర్గంలో సీనియర్ నాయకులు అందర్నీ కలుపుకుని నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు.ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ఆదర్శ నాయకురాలిగా అందరి మన్నలు పొందుతున్నారని తెలిపారు.నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే సత్య ప్రభ నిండు నూరేళ్లు ప్రజా జీవితంలో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిం చారు.అనంతరం కార్యకర్తలకు కేకు,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బుర్ర వాసు,దాసరి శివ,కుమార్,రౌతు శ్రీను,ములికి వెంకన్న, బందిలి వీరబ్బాయి,పాపారావు,కొల్లుబోయిన రాజు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధుల సమన్వయ సమావేశం !!



**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్రభారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు మే 24, రావులపాలెం:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆహ్వానంపై, వారి నివాసంలో జిల్లా నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, ముఖ్య నాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పార్టీ సమన్వయం, తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,ఎమ్మెల్సీ లు కుడుపూడి సూర్యనారాయణ రావు, తోట త్రిమూర్తులు, బొమ్మి ఇజ్రాయిల్,అమలాపురం పార్లమెంట్ కో-ఆర్డినేటర్ పినిపే విశ్వరూప్ , పార్లమెంట్ పరిశీలకురాలు జక్కంపూడి విజయ లక్ష్మి , రాజోలు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గొల్లపల్లి సూర్యారావు , అమలాపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ , రామచంద్రపురం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పిల్లి సూర్యప్రకాష్ , పి.గన్నవరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ గన్నవరపు శ్రీనివాసరావు , ముమ్మిడివరం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పొన్నాడ సతీష్ కుమార్, జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ , పి.గన్నవరం మాజీ శాసన సభ్యురాలు పాముల రాజేశ్వరి దేవి తదితరులు పాల్గొన్నారు...

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు



**పెనుమంట్ర , వజ్రభారతి, మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** మార్టేరు హెచ్. పి.బంకు సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తలకి తీవ్ర గాయం అయింది. వివరాల్లోకి వెళితే పోడూరు మండలం కవిటం గ్రామానికి చెందిన పులగం సత్యనారాయణ రెడ్డి సాయంత్రం రొయ్యల చెరువు వద్దకు వెళ్లి అర్ధరాత్రి సుమారు 12:30 గంటల ప్రాంతంలో ఇంటికి తిరిగి వస్తుండగా మార్టేరులోని హెచ్. పి సమీపంలో రోడ్డు మరమ్మతులు నిమిత్తం బారి కేట్లను అడ్డంగా ఉంచగా నిద్రమత్తులో బార్ కేట్లను తన ద్విచక్ర వాహనంతో బలంగా ఢీ కొట్టి రోడ్డుపై పడిపోయారు .ఈ క్రమంలో తలకు తీవ్ర గాయమై అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో అటుగా వెళుతున్న ఇద్దరు యువకులు గమనించి పెనుమంట్ర 108 అత్యవసర వాహనానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మెడికల్ టెక్నీషియన్ బాలకృష్ణ క్షతగాత్రున్ని పరిశీలించగా తలకు తీవ్ర గాయమై చెవుల నుండి, కూలి నుండి రక్తం కారి అపస్మారక స్థితిలో ఉండడంతో పైలెట్ శ్రీనివాసరావు సహకారంతో బాధితుడికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన నిమిత్తం పాలకొల్లు ప్రైవేట్ హాస్పిటల్ తరలించగా అతని పరిస్థితి ఆందోళనకరంగా మారడంతో అక్కడినుండి భీమవరం ప్రైవేట్ ఆస్పత్రికి, మరల అక్కడ నుండి ప్రైవేట్ వాహనం ద్వారా విజయవాడ ప్రైవేట్ హాస్పటల్ కు తరలించినట్టు సమాచారం.

# చంద్రబాబు విజన్...కళ్యాణ్ బాబు అభివృద్ధితో రాష్ట్రం పరుగులు తీస్తుంది.....

## రాష్ట్ర విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్

### అభివృద్ధి అంటే ఏమిటో చూపేవరకు కష్టపడతా..

### ప్రభుత్వ సంక్షేమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే బాధ్యత నాయకులది

**తాడేపల్లిగూడెం, వజ్రభారతి ,మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** ప్రజా శ్రేయస్సు కొరకు పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం మాటల్లో కాకుండా చేతల్లో ఉండాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ కు అనుగుణంగా ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయిస్తున్నారని వారి కష్టాన్ని ప్రజల ముందు ఉంచి, నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేయడమే తన వంతు ధర్మం అని రాష్ట్ర విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు తాడేపల్లిగూడెం 1 వ వార్డులో మారిశెట్టి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రూ.1 కోటి 38 లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ ను తాడేపల్లిగూడెం నియోజకవర్గంలోని 145 మంది బాధితులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి




నారా చంద్రబాబు నాయుడు పేదల కోసం సొంత ఖాతా నుండి సీఎం రిలీఫ్ ఫండ్ అందించి నియోజకవర్గ ప్రజలను ఆదుకోవడం జరిగింది అన్నారు. ఇదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి చేస్తున్న సంక్షేమాలను ప్రజలు గుర్తించి ఏది మంచి ప్రభుత్వమో ప్రజలే నిర్ణయించాలని అన్నారు. నియోజకవర్గంలో తనను గెలిపించిన ప్రజల సమస్యలను ఏ ఒక్కటి వదలకుండా అత్యంత వేగవంతంగా తీర్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానని చెప్పారు. గడచిన 12 నెలలుగా కోట్ల రూపాయల వ్యయంతో రహదారుల నిర్మాణం, ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం, నియోజకవర్గ దాతల విరాళాల సహకారంతో హై స్కూల్ అభివృద్ధి పనులు, క్రికెట్ స్టేడియం నిర్మాణం, ఓపెన్ ఆడిటోరియం వంటి అనేక అభివృద్ధి పనులు జరగనున్నాయని ఆయన తెలిపారు. ప్రభుత్వం ప్రజల కొరకు చేస్తున్న అభివృద్ధి పనులను కూటమి నాయకులు సోషల్ మీడియాలో ద్వారా ప్రతి పౌరునికి చేరే విధంగా సమాచారాన్ని అందించాలని ఆయన సూచించారు. ప్రజలకు ఇచ్చిన హామీల కు అనుగుణంగా మ్యానిఫెస్టోను అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. అప్పుల పాలైన ఆంధ్రప్రదేశ్ ను కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ఇది మంచి ప్రభుత్వంగా నిలబతామని ఆయన అన్నారు. లిక్కర్ స్కాంలో దోచుకుని,ఇసుకలో దోచుకుని ప్రజా ధనాన్ని కొల్లగొట్టుకు పోయిన జగన్ నేడు కూటమి ప్రభుత్వ 12 నెలల పాలన పై విమర్శలు చేయడం సిగ్గుమాలిన చర్యగా ఆయన అభివర్ణించారు. జగన్ మైకులు పట్టుకునే అర్హత కోల్పోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడప ప్రసాద్, కసిరెడ్డి మధులత, సబ్జా సుబ్బు, పైపోయిన రఘు, మైలవరపు రాజేంద్రప్రసాద్, మైలవరపు పెద్దబాబు, పాలూరి వెంకటేశ్వరరావు, అడబాల నారాయణమూర్తి, చేపల రమేష్, యాండ్రపాటి రాజు, దత్తు ప్రసాద్, కట్టు బోయిన కృష్ణ ప్రసాద్, బేతిన గిరి, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం

భీమవరం , వజ్రభారతి, మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : జిల్లాలోని పోలీసు అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించినట్టు జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ పెండింగ్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల కట్టడి, నిందితుల గుర్తింపు, రికవరీకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చెయ్యాలని సూచించారు. మహిళలపై జరిగే నేరాలు, పోక్సో కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి భాదితులకు న్యాయం చేకుర్చాలని అన్నారు పోలీస్ స్టేషన్ల పరిధిలో చట్ట వ్యతిరేక , అసాంఘిక కార్యక్రమాలపై ప్రత్యేక నిఘా పెట్టి కట్టడి చేయాలని సూచించారు పెండింగ్ లో ఉన్న గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసులు దర్యాప్తు వేగవంతం చేయాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో శనివారం ఎస్పీ జిల్లా పోలీసు కార్యాలయంలో గల కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా నెలవారీ నేరసమీక్షా సమావేశమును నిర్వహించారు. గ్రేవ్ , నాన్ గ్రేవ్ కేసులు, ఎన్ డి పి ఎస్ , ఎస్సీ, ఎస్టీ, పోక్సో , రేప్, రోడ్డు ఆక్సిడెంట్, పెండింగ్ ఎన్‌బిడబ్ల్యుఎస్ , ఇతర కేసులతో పాటు డిపిఓలో వివిధ పెండింగ్ రిప్లయ్స్ పై సమీక్షించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎస్పీ పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీసి, కేసుల ఛేదింపునకు , పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు , మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు. పోలీస్ స్టేషన్ల వారీగా యూఐ కేసులు తగ్గించుకోవాలని,





వీలైనంత త్వరగా పెండింగ్ కేసులను పరిష్కార దశకు తీసుకురావాలని, అరెస్టులు, చార్జ్ షీట్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్ లో ఉంచకుండా సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. మిస్సింగ్ కేసులలో ఏ విధమైన అలసత్వం చూపించకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని, పోక్సో కేసులు మరియు రేప్ కేసులలో దర్యాప్తు వేగాన్ని పెంచాలన్నారు. అదేవిధంగా మహిళా సంబంధిత నేరాలు, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్ప్రభావాలు, సైబర్ క్రైమ్, రహదారి భద్రతా నియమాలు మొదలగు అంశాలపై పాఠశాల , కళాశాలలో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రాపర్టీ నేరాల్లో నిందితులను త్వరగా పట్టుకోని ప్రాపర్టీ రికవరీ శాతాన్ని పెంచాలని, చట్టవ్యతిరేక , అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచి కట్టడి చెయ్యాలన్నారు. రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాదాలు జరగకుండా సైన్ బోర్డ్స్, బారికేడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. గంజాయి వంటి నిషేధిత మాదకద్రవ్యాలను రవాణా , విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని, సైబర్ క్రైమ్ నివారణకు చర్యలు తీసుకోవాలని , పెండింగ్లో ఉన్న సైబర్ క్రైమ్ కేసుల విచారణను త్వరగా పూర్తి చేయాలని, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్తులను గుర్తించి అరెస్టు చేయాలి. సైబర్ నేరాలపై ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలియజేశారు. ఎస్సీ, ఎస్టీ కేసులలో విచారణ తొందరగా పూర్తిచేసి, కోర్ట్ లో చార్జిషీట్ లను నిర్ణిత సమయంలో దాఖలు చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. యూనిఫామ్ సర్వీస్ నిర్వహించే ప్రతి సిబ్బంది ఎంతో నియమ నిబంధనలతో విధులు నిర్వర్తించాలని, సిబ్బంది యొక్క ప్రవర్తన సరిగా లేకుంటే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని, పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు. ఈ నేర సమీక్ష సమావేశంలో పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి తో పాటు జిల్లా అదనపు ఎస్పీ వి. భీమారావు , స్పెషల్ బ్రాంచ్ సిఐ వి.పుల్లారావు , డి.సి.ఆర్.బి సిఐ దేశంశెట్టి వెంకటేశ్వరరావు , మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అహ్మదున్నీషా , జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల జిల్లా (వజ్రభారతి)మే 24: బాపట్ల మున్సిపల్ హై స్కూల్ లో 1 కోటి 48 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న తరగతి భవనాల పనులను బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు . అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ హై స్కూల్ కి అదనపు తరగతి గదులు మంజూరు చేయడం జరిగింది అన్నారు పూర్తి చేసే సమయంలో ఎలక్షన్ కోడ్ రావడం వలన పనులు ఆగిపోయాయి అని అన్నారు తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఈ తరగతి నిర్మాణాలను పూర్తిగా పక్కన పెట్టిందని అన్నారు. 5 సంవత్సరాల కాలంలో కనీసం పట్టించుకోలేదు అని అన్నారు కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఈ విషయాన్ని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టిలో కి తీసుకువెళ్లగా గత డిసెంబర్ లో ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాపట్ల మున్సిపల్ హై స్కూల్ పర్యటనకి వచ్చి నిధులు మంజూరు చేసారు అని అన్నారు రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభానికి పూర్తి చేసి పిల్లలకు



అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష అభియాన్ డైరెక్టర్ నాగిరెడ్డి మున్సిపల్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు


**శంఖవరం వజ్రభారతి ప్రతినిధి : ( అన్నవరం దేవస్థానం రిపోర్టర్ ఎం వీరబాబు )మే 24 :** కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం గ్రామంలో మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి సత్తిబాబు ఆధ్వర్యంలో గౌరవ శాసనసభ్యు రాలు శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా పుట్టినరోజు వేడుకలకు తెలుగుదేశం పార్టీ మాజీ టౌన్ ప్రెసిడెంట్ వీర్ల సూరిబాబు కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఎమ్మెల్యే సత్యప్రభ రాజా కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు బొమ్మిడి సత్తిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యప్రభ రాజాకు ఆ సత్య దేవుడు ఆశీస్సులు ఉండాలని ఈ ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు మంచి సేవ చేయాలని మరెన్నో పదవులు అధిరోహించాలని కొని ఆడారు ఈ కార్యక్రమంలో రాజాల చిట్టిబాబు (న్యాయవాది) మడ్డు వీరబాబు మత్తల మరిడియ నక్క రాజు బండారు సురేష్ వలివేలు సతీష్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న వడలి గ్రామ పుర ప్రజలు



పెనుగొండ, వజ్రభారతి , మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : వడలి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ప్రభుత్వం ఆంధ్ర ప్రజల ఆరోగ్యము , ప్రజల జీవన ప్రమాణం మెరుగుపరిచే లక్ష్యంలో భాగంగా శనివారం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారు . దీనిలో యోగాంధ్ర 2025 కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలందరూ సంతోషకరమైన , ఆరోగ్యమైన జీవితాన్ని మనం అలవర్చుకోవాలని మన భారతదేశం యావత్ ప్రపంచానికే అందించిన మహాద్భుతమైన ఆరోగ్య వరం యోగాఅని తెలిపారు .ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు ఉప్పలపాటి చంటి మాట్లాడుతూ యోగా అనేది సర్వ మానవాళికి సంబంధించినదని మత కుల బేధాభిప్రాయాలు ఏమి లేకుండా ప్రతి ఒక్కరూ దీని ద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని పొంది ఆయు ప్రమాణాలను పెంచుకోవాలని, విద్యార్థులు వివిధ ఉద్యోగాలు చేసేవారు తమ ఒత్తిడిని తగ్గించుకొని తమ జీవిత లక్ష్యాలను యోగా చేయడం ద్వారా సాధించవచ్చని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది ,సచివాలయం సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైసిపి ఎస్టి సెల్ మండల కన్వీనర్ గా రమేష్ నాయక్



ఓడి చెరువు,వజ్ర భారతి మే 24:- వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడి చెరువు మండల ఎస్టీ సెల్ కన్వీనర్ గా,నాయనా కోట తాండాకి చెందిన రమేష్ నాయక్ నియమిస్తూ,పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ,తనపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ పదవిని వమ్ము చేయకుండా, పార్టీ అభివృద్ధితో పాటు ఎస్టీల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు. తనకు ఈ భాద్యతలు అప్పగించిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి,తమ ఎంపీకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ షామీర్, మాజీ సొసైటీ అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి,మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి,జడ్పిటిసి కుర్లి దామోదర్ రెడ్డి, మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వైసీపీ యువజన విభాగం మండల అధ్యక్షులు గా శిరగం హరినాథరెడ్డి



ఓడి చెరువు,వజ్ర భారతి మే 24:- వైఎస్ఆర్సిపి పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులుగా, శిరగం హరినాథ్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు వైఎస్ఆర్సిపి పార్టీ అధిష్టానం నుంచి,ఉత్తర్వులు జారీ అయినట్లు శిరగం హరినాథ్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ,తనపై ఎంతో నమ్మకంతో ఈ భాద్యతలు అందించిన, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నమ్మకాన్ని వమ్ము చేయకుండా,నాయకులు కార్యకర్తల సమన్వయంతో పార్టీ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు కృషి చేసిన పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీరెడ్డి,జడ్పిటిసి సభ్యులు కుర్లి దామోధర్ రెడ్డి, ఎంపీపీ తుమ్మల పర్వీన్ షామీర్, సింగల్ విండో సొసైటీ మాజీ అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి,వైసీపీ పార్టీ మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి,పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా సత్యసాయి టీడీపీ మహానాడు

- పసుపుమయంగా మారిన జిల్లా టీడీపీ మహానాడు.. • కార్యకర్తల సంక్షేమానికే టీడీపీ పెద్దపీట
- టిడిపి కార్యకర్తలకు వెన్నంటి ఉండి కాపాడుకుంటాం • వైసిపి పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి
- తెలుగు తమ్ముళ్లకు ఘనమైన పండుగా ఈ మహానాడు
- హంద్రీనీవా కాలువ 9వ ప్యాకేజీ కింద నష్టపోయిన పెద్ద కమ్మవారి పల్లి రైతులకు పరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వానికి తీర్మానం చేశారు

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



పుట్టపర్తి,వజ్ర భారతి మే 24: శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి కేంద్రంలోని కప్పల బండ వద్ద ఏర్పాటు చేసిన,హిందూపురం పార్లమెంట్ స్థాయి జిల్లా టీడీపీ మహానాడు అత్యంత ఘనంగా నిర్వహించారు.పుట్టపర్తిలో నిర్వహించిన హిందూపురం పార్లమెంట్ స్థాయి టీడీపీ మహానాడు,పసుపు మయంగా మారింది.ముందుగా టీడీపీ నాయకులు టీడీపీ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లా కేంద్రం కప్పలబండ వద్ద నిర్వహించిన,హిందూపురం పార్లమెంట్ స్థాయి జిల్లా టీడీపీ మహానాడు కు జిల్లా పార్టీ అధ్యక్షుడు అంజినప్ప అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ, చేనేత సంక్షేమ శాఖ మంత్రి సవిత,ఎంపీ పార్థసారథి,పుట్టపర్తి ,రాప్తాడు , మడక శిర,కదిరి నియోజవర్గ ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి, పరిటాల సునీత,ఎమ్మెస్ రాజు, కందికుంట వెంకట ప్రసాద్, నియోజకవర్గం ఇంచార్జ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,మాజీ ఎంపీ నిమ్మల కిష్టప్ప,ధర్మవరం నియోజవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ పరిటాల శ్రీరామ్,డిసిఎంఎస్ చైర్మన్ వెంకటేష్ ,టీడీపీ ప్రజా ప్రతినిధులు,నాయకులు హజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ,మహెూన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. ప్రజలే దేవుళ్ళ సమాజమే దేవాలయం అని భావించి,పేదల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. కార్యకర్తలకు పండగ వాతావరణాన్ని తీసుకొచ్చిన గొప్ప వేదిక మహానాడు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ప్రజలకు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే,మరో వైపు అభివృద్ధి లో ఇతర రాష్ట్రాలకు దీటుగా ఎపిని ముందుకు పోతున్న సిఎం చంద్రబాబుకి, కార్యకర్తల సంక్షేమం కనీసం అహర్నిశలు కృషి చేస్తున్న, మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 2024 ఎన్నికల్లో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ,పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చిన్నవయస్సులోనే, నాపై ఎంతో బరువు బాధ్యతలు కలిగిన పుట్టపర్తి ఎమ్మెల్యే పదవిని అప్పగించి,ఇంతమంది టీడీపీ కార్యకర్తల కుటుంబాన్ని ఇచ్చిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ముందుగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి శిరస్సు వంచి వందనాలు తెలుపుకుంటున్నాను. ఆయన మంచి తనంతో 30 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజలకు చేసిన సేవను గుర్తించి,పుట్టపర్తి ఎమ్మెల్యే గా తనను గెలిపించారని అందుకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు అనేక కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే ప్రజావేదికను కూల్చివేసిన తరవాత, అక్కడి నుంచి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను జగన్ ప్రభుత్వం కుప్ప కూల్చిందని పేర్కొన్నారు. చివరకు అమరావతి రాజధాని మూడుముక్కలు చేశారని గుర్తు చేశారు. దాంతో మొన్న ఎన్నికల్లో వైసీపీ 11 సీట్లకు పరిమితమైందని తెలిపారు. టిడిపి 163 సీట్లతో అధికారంలోకి రావడం,12500 కోట్లతో పోలవరం నిర్మాణం 15000 కోట్లతో అమరావతి రాజధాని, నిర్మాణ ప్రగతి పథంలో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఏపీని బంగారు రాష్ట్రంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేస్తున్నాడని కొనియాడారు. భవిష్యత్తులో యువనేత నారా లోకేష్ నాయకత్వంలో,రాష్ట్ర ప్రగతితో పాటు తెలుగుదేశం పార్టీ మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. అయితే గత వైసిపి పాలనలో అక్రమ కేసులు ఎదుర్కొన్న కార్యకర్తలకు,అండగా నిలుస్తామని ఆ



కేసులన్నీ ప్రభుత్వం ద్వారా ఎత్తేసే విధంగా%ఓ% ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, యోగలం పాదయాత్రతో యువకుల్లో ఆత్మస్థైర్యం నింపి, వైసిపి గుండెల్లో భయం పుట్టించిన ఏకైక నాయకుడు నారా లోకేష్ అని పేర్కొన్నారు. కోటి మందికిపైగా సభ్యత్వం కలిగిన ఏకైక ప్రాంతీయపార్టీ,దేశంలో ఏదైనా ఉందంటే అది తెలుగుదేశం పార్టీని పేర్కొన్నారు.టిడిపి కార్యకర్తకు రూ.100 సభ్యత్వంతో రూ . 5 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించిన ఘనత,దేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీకే దక్కిందన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకొచ్చింది అన్న నందమూరి తారకరామారావు అయితే,ప్రజాపాలనలో దశా దిశ కలిగిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అభివృద్ధి అంటే టిడిపి , టిడిపి అంటే అభివృద్ధి అని నిరూపించి పాలన సాగిస్తున్న,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనే దేశానికి నిదర్శనమని అన్నారు. అప్పటి వైసిపి అధినేత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, చంద్రబాబుపై కక్ష్య సాదింపుల చర్య తో అక్రమ కేసుల్లో ఇరికించి, 53 రోజులపాటు జైల్లో పెట్టిన పాపానికి,నేడు వైసిపి పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి దాపురించిందని అన్నారు. కార్యకర్తల త్యాగ ఫలితమే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు కృషి చేస్తున్నారని,ఆయన స్ఫూర్తితో పుట్టపర్తి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల కోసం,అన్ని విధాలుగా అండగా ఉంటావని హామీ ఇచ్చారు.నా చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతిని,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలను,రాష్ట్ర పండుగ గుర్తించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ,కూటమి ప్రభుత్వానికి ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మరో 32 తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండాలని,ముఖ్యమంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో పయనించాలని, మహానాడు వేదిక ద్వారా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కోరారు.

- అదేవిధంగా జిల్లా మహానాడులో తీర్మానం చేసిన పుట్టపర్తి నియోజకవర్గ సమస్యలను ఆమోదించారు.
- 193 చెరువులను రెండు రిజర్వాలను నింపాలని వాటి భూ సేకరణ కోసం రైతులకు పరిహారం చెల్లించాలని కోరారు.
- పుట్టపర్తి కొత్తచెరువు బుక్కపట్నం మూడు మండలాలను కలిపి మార్చాలని కోరారు.
- బుక్క పట్నం చెరువు కింద రైతులకు ప్రభుత్వం ద్వారా పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.
- హంద్రీనీవా కాలువ 9వ ప్యాకేజీ కింద నష్టపోయిన రైతులకు పరిహారం మంజూరు చేయాలని ప్రభుత్వానికి తీర్మానం చేశారు.
- వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై బనాయించిన,అక్రమ కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న,ఆరు మండలాల నుంచి కన్వీనర్లు,టీడీపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో,జిల్లా మహానాడు ఏర్పాట్లను ఘనంగా నిర్వహించారు.అక్కడికి విచ్చేసిన టిడిపి నాయకులకు కార్యకర్తలకు పెద్ద ఎత్తున బోజన సదుపాయాన్ని ,త్రాగునీటి సౌకర్యాన్ని కల్పించారు.



## వెంకటేశ్వర కళాశాల విద్యార్థుల ప్రతిభ

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వజ్రభారతి ప్రతినిధి జి శ్రీనివాసరావు మే 24: అమలాపురం... ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఇటీవల విడుదల చేసిన ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో ఎం. కౌసల్య. బి చాందిని 9.8 గ్రేడ్ తో టాపర్ గా. జి.హెచ్ తులసి 9.3 గ్రేడ్ తో ద్వితీయ శ్రేణిలో.ఏ. సుస్మిత 9.1 గ్రేడ్ తో తృతీయ శ్రేణిలో విజయం సాధించినట్లు కళాశాల కరస్పాండెంట్ కె.వి.ఆర్ నరసింహారావు తెలిపారు. ఎస్.వి. దుర్గ. సిహెచ్ ఇంద్రాణి. ఎల్ కుమార్. వి నూకాంబిక తో పాటు 45 మంది విద్యార్థులు 9.0 గ్రేడుతో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ కె. మనోహర్. ఏవో కరాటం ప్రవీణ్. వై వరప్రసాద్ కె శ్రావణ దిలీప్. ఎం.వి జయలక్ష్మి. కె హేమ విజిత. స్నేహిత. శ్రీనివాస్. భవాని. రత్నవాని. సంసోన్ దివ్య వెంకటేష్ అభినందించారు.

## ప్రజలలో సంతృప్తికరంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఉండాలి .. రాష్ట్ర చీఫ్ గ్రీవెన్స్ అధికారి సి హెచ్ చిన్నారావు

భీమవరం , వజ్రభారతి,మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు నుండి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారం ప్రజలలో సంతృప్తికరంగా ఉండాలని రాష్ట్ర చీఫ్ గ్రీవెన్స్ అధికారి సి హెచ్ చిన్నారావు అన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి సేకరించిన ఫీడ్ బ్యాక్, ప్రజా సమస్యల పరిష్కార వేదిక పోర్టల్ నందు ప్రజా సమస్యల పరిష్కారం చేసిన మార్పులు తదితర అంశాలపై జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖలు, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో శనివారం అమరావతి సీఎంఓ కార్యాలయం నుండి రాష్ట్ర చీఫ్ గ్రీవెన్స్ అధికారి సి హెచ్ చిన్నారావు జూమ్ ద్వారా శిక్షణతో పాటు, సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, తో పాటు డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా అడిషనల్ ఎస్పి భీమారావు, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై. దోసిరెడ్డి, వివిధ శాఖల అధికారులు హాజరైనారు

## జనసైనికులకు భరోసా కల్పించడమే ధ్యేయం

**జనసేన పార్టీ యువ నాయకులు కామిశెట్టి సాయిబాబు.**

**క్రియాశీలక సభ్యత్వ కిట్ల పంపినీతో పాటు**




బాపట్ల జిల్లా ( వజ్రభారతి) మే 24: అధ్యక్షులు పవన్ కళ్యాణ్ లెటర్ ద్వారా పంపించిన ప్రత్యేక సందేశ పత్రాన్ని ప్రతి ఒక్క జనసైనికు పుల్లం శెట్టి కిషోర్ కి, వీరమహిళలకు అందచేయటం జరుగుతుంది. జన సైనికులకు, వీర మహిళలకు భరోసాని కల్పించడమే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ధ్యేయమని జనసేన పార్టీ యువ నాయకులు కామిశెట్టి సాయిబాబు బాపట్ల పట్టణంలో క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న వారికి కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వంతో పాటు ప్రమాద, జీవిత బీమా పొందవచ్చు అన్నారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ పర్యవేక్షణలో జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. భారతదేశంలోనే ఎటువంటి రాజకీయ పార్టీ ఈ కార్యక్రమాన్ని ఇప్పటి వరకు తలపెట్టలేదన్నారు. కార్యకర్తకు , కార్యకర్త కుటుంబానికి అండగా ఉండటం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం జనసేన సిద్ధాంతాలను కొనసాగే విధముగా పనిచేయాలని చెప్పి సభ్యుడు పుల్లం శెట్టి కిషోర్ కు వివరించిన సాయిబాబు.

# జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున పెద్ద ఎత్తున యోగా కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రజలను సన్నద్ధం చేయాలి

**యోగాంధ్ర వెబ్సైట్లో ప్రతి ఒక్కరు రిజిస్ట్రేషన్ చేసుకొనేలా అధికారులందరూ ప్రత్యేక శ్రద్ధ చూపాలిలి**

**రాబోయే 20 రోజుల్లో జిల్లాలో 10 లక్షల మంది యోగాంధ్ర యోగాంధ్ర యోగాంధ్ర వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ జరగాలి**

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం , వజ్రభారతి,మే 24, పశ్చిమగోదావరి జిల్లా, ప్రతినిధి :** అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా జరిగే యోగా కార్యక్రమంలో పాల్గొనే వారు యోగాంధ్ర వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ శాతం ప్రగతిపై శనివారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ అధికారులతో వేబేక్స్ ద్వారా మండల వారీగా ఎంపీడీవోలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైనందిన జీవితంలో ఒక అలవాటుగా చేసుకోవాలని, దీనివల్ల శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని ప్రతి ఒక్కరు ఆలోచన చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. యోగాంధ్ర వెబ్సైట్లో జిల్లాలో నమోదు శాతం తక్కువగా ఉందని, పశ్చిమగోదావరి జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో వచ్చే విధంగా జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఉద్యోగులు పెద్ద ఎత్తున యోగాంధ్ర వెబ్సైట్లో యోగ కార్యక్రమంలో ప్రజలు భాగస్వాములు అయ్యేలాగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. సచివాలయ సిబ్బంది ఇంటింటి సర్వే తో పాటు ప్రజలకు యోగ పై అవగాహన కల్పించి వెబ్ సైట్ లో రిజిస్టర్ అయ్యేలా చూడాల న్నారు. అదేవిధంగా జిల్లా అధికారులు, ఉద్యోగులు వెంటనే వెబ్సైట్లో రిజిస్ట్రేషన్ అవ్వాలన్నారు. ప్రతిరోజు మండల, గ్రామస్థాయిలో యోగ అభ్యాసన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బస్ స్టేషన్, రైల్వే స్టేషన్, హాస్పి టల్స్, కళాశాలు, పాఠశాలలు, అన్న క్యాంటీన్ల వద్ద క్యూఆర్ కోడ్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలకు యోగా చేయడంపై ప్రయోజనాల గురించి తెలియజేస్తూ వెబ్సైట్లో రిజిస్టర్ అయ్యేలా చూడాల న్నారు. జిల్లా, మండల గ్రామస్థాయిలో యోగ పై పోటీలు నిర్వహించనున్నట్లు గ్రామస్థాయిలో ఎంపికైన వారికి మండల స్థాయి, మండల స్థాయి నుంచి ఎంపికైన వారికి జిల్లా స్థాయి స్థాయిలో పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి నగదు బహుమతులు అందిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున అందుకు తగ్గట్టుగా ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాకు మంచి పేరు వచ్చేలా చేయాలని అధికారులను ఆదేశించారు.

# సినీ పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది ...

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- జూన్ 1 నుండి థియేటర్లు మూసివేయాలన్న ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్ల నిర్ణయంపై ఆరా తీస్తున్నామని వెల్లడి
- హెూం శాఖ సెక్రటరీతో విచారణ చేపట్టాలని నిర్ణయించామన్న మంత్రి దుర్గేష్
- విచారణ అనంతరం వచ్చే వివరాలపై చర్చించి సినీ పరిశ్రమకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకుంటామన్న మంత్రి దుర్గేష్
- సినీ రంగ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య అనుకూల వాతావరణం ఉందని స్పష్టం
- హరిహరవీరమల్లు సినిమా విడుదలకు ముందు ఈ తరహా వ్యవహారం దేనికి సంకేతమని ప్రశ్నించిన మంత్రి దుర్గేష్
- సినీ పరిశ్రమ అభివృద్ధి కోసమే నూతన ఫిల్మ్ పాలసీ తెస్తున్నట్లు తెలిపిన మంత్రి దుర్గేష్
- ఇప్పటికే సినీ పరిశ్రమ దోహదం కోసం టికెట్ల రేట్ల పెంపు, త్వరితగతిన షూటింగ్ లకు అనుమతులు జారీ చేస్తున్నట్లు వివరించిన మంత్రి దుర్గేష్

**రాజమహేంద్రవరం , వజ్రభారతి,మే 24:** చిత్ర పరిశ్రమకు, ఎగ్జిబిటర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు ప్రొడ్యూసర్లకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు తీసుకునేందుకే హెూం శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో విచారణ చేపడుతున్నామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శనివారం రాజమహేంద్రవరంలోని హుకుంపేటలో ఉన్న తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడారు. ఈ సందర్భంగా సినీ పరిశ్రమకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని వివరించారు.సినీ పరిశ్రమకు పూర్తి సహకారం అందించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.జూన్ 1వ తేదీ నుండి సినిమా థియేటర్ల బంద్ చేయబోతున్నారన్న విషయం కొన్ని రోజులగా ప్రచారంలోకి వచ్చిందని, ఈ క్రమంలో ఎందుకు ఈ వాతావరణం తెరపైకి వచ్చిందని, దీనికి ప్రోద్బలం అందిస్తున్న వ్యక్తులెవరు, జరుగుతున్నదేమిటి తదితర అంశాలన్నింటిపై విచారణ జరిగితే చిత్ర పరిశ్రమకు ఉపయోగపడే విధానాలను అవలంబించేందుకు వీలుగా ఉంటుందన్న ఉద్దేశంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ విషయం తెలియగానే హెూం శాఖ సెక్రటరీ కుమార్ విశ్వజిత్ తో చర్చించానన్నారు. ఈ అంశంపై లోతుగా విచారణ చేయాలని ఆదేశించానన్నారు. తద్వారా అసలు విషయం వెలుగులోకి వస్తుందని అనంతరం తమ చర్యలుంటాయన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అన్ని అంశాలను పరిశీలించి, లోతుగా అధ్యయనం చేసి సినీ పరిశ్రమకు సహకారం అందించాలని నిర్ణయించిందన్నారు.



ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమకు చెందిన వారితో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలను ఆరా తీసి పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని భరోసానిచ్చిన విషయం గుర్తుచేశారు. గతంలో మాదిరి కాకుండా సినీ పరిశ్రమను తాము గౌరవిస్తామని డిప్యూటీ సీఎం తెలిపారని మంత్రి అన్నారు.సినీ పరిశ్రమకు చెందిన ఏ సమస్య అయినా సినిమాటోగ్రఫీ మంత్రిగా తనతో మాట్లాడాలని సినీ పెద్దలకు డిప్యూటీ సీఎం నాడు సూచించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు.ఇప్పటివరకు సినీ పరిశ్రమకు, ప్రభుత్వానికి మధ్య అనుకూల వాతావరణం ఉన్నప్పటికీ ఆకస్మాత్తుగా థియేటర్ల బంద్ అనే అంశం తెరపైకి ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదన్నారు.దీని వెనుక ఉన్న కారణాలను ఆరా తీస్తున్నామన్నారు. జూన్ 12వ తేదీన సినీ నటులు పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు చిత్రం విడుదలవుతున్న సందర్భంలో ఈ రకమైన వాతావరణం ఎందుకు వచ్చిందో తెలియడం లేదన్నారు. ఇది ఎంత మాత్రం సరికాదన్నారు. థియేటర్ల మూసివేత అనే అంశంలో ఎవరితోనైనా చర్చించి నిర్ణయం తీసుకున్నారా అని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఆకస్మాత్తుగా థియేటర్లను మూసివేస్తామని నిర్ణయం తీసుకోవడానికి దోహద పడిన కారణాలేంటని అడిగారు. ఈ అంశాలన్ని తెలుసుకునేందుకే పూర్తిస్థాయి విచారణ చేస్తున్నామని, తద్వారా వాస్తవాలు వెలుగులోకి వస్తాయని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టతనిచ్చారు. అంతేగాక సినిమాలకు సంబంధించి టికెట్ల రేట్ల పెంపు విషయంలో దరఖాస్తు చేసుకున్న వెంటనే ఏ నిర్మాత ఇబ్బంది పడకుండా తాము వెంటనే ఆమోదించి ఆయా స్థాయిల్లో టికెట్ల రేట్లు పెంచుతున్నామని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. సినిమా నిర్మాణం సమయంలో అనుమతులు త్వరితగతిన జారీ చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు సినీ నిర్మాతలతో మాట్లాడుతూనే ఉన్నామన్నారు. సినీ పరిశ్రమను ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భరోసానిచ్చారు. కలిసి ముందుకు వెళ్లడం కోసమే నూతన ఫిల్మ్ పాలసీ తెస్తున్నామన్నారు. ప్రతి సారి దరఖాస్తు చేసుకునే పరిస్థితికి చెక్ పెడుతూ పాలసీ రూపకల్పన జరుగుతుందన్నారు. ప్రతి సినిమాకు విడివిడిగా అనుమతులు అడిగే పరిస్థితి రాకూడదని పలు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందన్నారు. చిత్రపరిశ్రమకు దోహదం చేసేందుకు తామున్నామని వివరించారు. ఈ క్రమంలో థియేటర్లు మూసివేసే పరిస్థితి ఎందుకు వస్తుందన్నారు. విచారణ అనంతరం బయటికి వచ్చే అంశాలను ప్రాతిపదికన తీసుకొని నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# ఉత్తరకంచి,వేములపాలెం గ్రామాల్లో ఘనంగా ఎమ్మెల్యే సత్యప్రభ జన్మదిన వేడుకలు

**ప్రత్తిపాడు, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) మే, 24:** ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి, వేములపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా జన్మదిన వేడుకలు ఉత్తరకంచి సర్పంచ్ మంతెన వెంకటరమణ,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి లొండ లోవరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకురాలు ఎమ్మెల్యే సత్యప్రభకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి పలు సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యేగా వరుపుల సత్య ప్రభ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, రాష్ట్రంలో,నియోజకవర్గంలో సీనియర్ నాయకులు అందర్నీ కలుపుకుని నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు.ఎల్లప్పుడూ ప్రజలతో ఉంటూ వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ఆదర్శ నాయకురాలిగా అందరి మన్నలు పొందుతున్నారని తెలిపారు.నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే సత్య ప్రభ



నిండు నూరేళ్ల ప్రజా జీవితంలో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిం చారు.అనంతరం కార్యకర్తలకు కేకు,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు శీరం శ్రీను,కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ లింగనిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

## అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు

### జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి,వజ్ర భారతి మే 24:- గర్భస్థ,పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని,అట్టి పరీక్షలు చేసినవారికి, చేయించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ హెచ్చరించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో లింగ నిర్ధారణ నిషేధ చట్టం1994 అమలుపై,జిల్లా స్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సలహా కమిటీ సమావేశాన్ని,అడ్వైజరీ కమిటీ సభ్యులు అదనపు జిల్లాజడ్జి కె.శైలజాతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గర్భస్థ శిశువును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వైద్య,ఆరోగ్య శాఖ మహిళావృద్ధి, శిశు సంక్షేమశాఖ,మెప్మా, మునిసిపల్, రెవిన్యూ, పోలీస్ అధికారులు, స్వచ్ఛందసేవా సంస్థల ప్రతినిధుల సమన్వయంతో పని చేసి,జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం అమలుకు, పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. చట్టం అమలు తీరు,స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్ రెన్యూవల్, డెకాయ్ ఆపరేషన్లు, ఆకస్మిక తనిఖీలను ఎన్. జి.వోల ప్రతినిధుల సమన్వయంతో, సంబందిత అధికారులు ముమ్మరం చేయాలన్నారు.జిల్లాలో గుర్తింపు పొందిన స్కానింగ్ సెంటర్లలో, అల్ట్రాసౌండ్ వైద్య పరీక్షలను లింగ నిర్ధారణకు ఉపయోగించుకోవడం చట్టరీత్యా నేరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహించే, స్కానింగ్ సెంటర్లపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు.స్కానింగ్ ధరల పట్టికను తప్పనిసరిగా ప్రదర్శించేలా,అధికారులు పర్యవేక్షించాలన్నారు.ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించని వారిపై, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు ఎట్టి పరిస్థితిలోను డాక్టర్ సలహా మేరకే మందులను వేసుకోవాలన్నారు. షాపుల్లో మందులు కొని వేసుకోవడం వల్ల వచ్చే అనర్థాలపై,సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమంలో వివరించాలన్నారు. అదే విధంగా గ్రామాల్లో ఆర్ఎంపి డాక్టర్ల యొక్క వైద్య చికిత్సపై కూడా, సంబంధిత అధికారులు ఆరాతీయాలన్నారు. జిల్లాలో లింగనిష్పత్తి కన్నా తక్కువగా ఉన్న అన్ని మండలాల్లో,పటిష్టమైన ప్రణాళిక గుర్తించిన వివరాల నివేదికలను,సంబంధిత అధికారుల లక్ష్యసాధన నివేదికలను ప్రతివారం తనకు సమర్పించాలని, డిఎం




హెచ్ఓను సూచిస్తూ కలెక్టర్ ఆదేశించారు. బాలిక సంరక్షణకు గ్రామ స్థాయిలో ఎఎన్ఎం లు, ఆశావర్కర్లు,అంగన్వాడీల సిబ్బంధిని భాగస్వామ్యం చేయాలని సూచించారు. లింగనిర్ధారణ పరీక్షల నిర్వహించిన స్కానింగ్ సెంటర్లను గుర్తించి, వాటిని సీజ్ చేయడమే కాకుండా డాక్టర్లపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు.

**లింగనిర్ధారణ నిషేధచట్టం కఠినంగా అమలు చేయాలి...జడ్జి కే శైలజా**

జిల్లాలో లింగనిర్ధారణ పరీక్షలు సరిహద్దు ప్రాంతాల్లో జరగకుండా, లింగనిర్ధారణ పరీక్షనిషేధ చట్టం కఠినంగా అమలు చేయాలని, జిల్లా అదనపు జడ్జి కె.శైలజ సూచించారు. జిల్లాకు సరిహద్దు కర్ణాటక ప్రాంతం ఉన్నందున, పక్క జిల్లాలో లింగనిర్ధారణ పరీక్షలు చేయించే అవకాశం ఉందని,దీనిపై గట్టి నిఘా ఉంచాలని సూచించారు.వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షిస్తూ,డిఎంహెచ్ఓను ఉద్దేశించి మాట్లాడుతూ జనన, మరణ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన నివేదికలు, పక్కాగా లేవని సమర్పించిన నివేదికలలో సమాచారం అసంపూర్తిగా ఉందని తెలియజేస్తూ,కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. సమీక్షలకు పూర్తి సమాచారం లేకపోతే ఎలా అని మరొకసారి పూర్తి సమాచారం లేకుండా,సమీక్షలకు హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్య అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## అంగన్వాడి కార్యకర్త పద్మకు న్యాయం జరిగే వరకూ మా పోరాటం ఆగదు

రౌతులపూడి, వజ్ర భారత ప్రతినిధి సలీమ్, మే 24 : శంఖవరం ప్రాజెక్ట్ పరిధిలో గల ఎస్ పైడిపాల సెక్టార్ కు సంబంధించిన రామకృష్ణాపురం అంగన్వాడీ కార్యకర్త పద్మకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదని రౌతులపూడి మండల అంగన్వాడి కార్యకర్తలు ఉద్యమ చేపట్టారు. వారు తెలిపిన వివరాల ప్రకారం రౌతులపూడి మండలం రామకృష్ణాపురం గ్రామంలో అంగన్వాడీ సెంటర్లో గత 13 సంవత్సరం నుండి పనిచేస్తున్న పద్మను ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఆమె స్థానంలో మరొకరిని సిడిపిఓ పద్మావతి నియమించడం పట్ల రౌతులపూడి మండల అంగన్వాడి కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు శుక్రవారం ప్రాజెక్ట్ కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే అంగన్వాడీ కార్యకర్త తప్పని విధుల్లోకి తీసుకోవాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ లీడర్ జి. బుల్లెమ్మా, సెక్టర్ లీడర్ బి. సత్యవేణి, ఎస్. రత్నకుమారి, ఆర్చిత, రామ లక్ష్మి పాల్గున్నారు.

## నేషనల్ కూడో ఛాంపియన్ షిప్ గోల్డ్ మెడల్ విన్నర్ దివ్యతేజకు అభినందనలు...


**రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు**



బాపట్ల జిల్లా ( వజ్రభారతి)మే 24: మహారాష్ట్ర లోని పుణె లో ఈ నెల 16 నుండి 22 వరకు జరిగిన మూడవ నేషనల్ కూడో ఛాంపియన్ షిప్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ పొందినటువంటి తెలుగు తేజం బాపట్ల ముద్దు బిడ్డ ప్రముఖ కరాటే క్రీడాకారుడు దివ్యతేజను అభినందించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. బాపట్ల పట్టణం విజయలక్ష్మిపురం లోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో కరాటే క్రీడాకారుడు దివ్యతేజ కు ఏర్పాటు చేసిన సన్మాన సత్కార కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర మాట్లాడుతూ, బాపట్ల వాస్తవ్యుడు పూణే లో జరిగిన మూడవ నేషనల్ కూడో ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ పొందటం సంతోష దాయకం అని కొనియాడి, ఇలాంటి ప్రతిభ కలిగిన క్రీడాకారులను ప్రభుత్వం ఆదుకోని ప్రోత్సహిస్తే రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్టలు వచ్చే అవకాశాలు ఉంటాయి అని తెలియ జేశారు. బాపట్ల జిల్లాలోని పలు ప్రాంతాలలో దివ్యతేజ కరాటే మాస్టర్ గా కూడా ఎంతో మంది విద్యార్థులకు కూడో మరియు కరాటే లలో అత్యుత్తమ శిక్షణ ఇస్తూ పేరు పొందటం శుభ పరిణామం అని అన్నారు. నేషనల్ కూడో ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ పొందిన దివ్యతేజ మాజీ సైనికుల కుటుంబానికి చెందిన వ్యక్తి కావటం గర్వ కారణం అని కొనియాడి వారి కుటుంబ సభ్యులైన శ్రీమతి అడే రాఘవాదేవి (విడో) మరియు ఆడే కిషోర్ లను కూడా సన్మానించి అభినందించారు. ఒక మంచి నేషనల్ స్థాయి క్రీడా కారునికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసిన బాపట్ల అసోసియేషన్ సభ్యులను కూడా రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర అభినందించారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, సెక్రటరీ షేక్ కరిముల్లా, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, అబ్దుల్ రజాక్, కే ఆంజనేయులు, వల్లూరి భావన్నారాయణ , పసుపులేటి ప్రసాద్, డి వెంకటేశ్వర్లు, రాంప్రసాద్ రెడ్డి, బసివి రెడ్డి, ఆడే కిషోర్ మరియు శ్రీమతి అడే రాఘవాదేవి మొదలగు వారు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కొనసాగుతున్న తెలుగుదేశం పసుపు పండగ మహానాడు 2025 సభా వేదిక పనులు

**పర్యవేక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) మే, 24: కాకినాడ జిల్లా జగ్గంపేట కడప లో తెలుగుదేశం పార్టీ జాతీయ మహానాడు ఈనెల 27, 28, 29 తేదీలలో నిర్వహించేందుకు కడప జిల్లా మండలం చింతకొమ్మదిన్నె మండలం పబ్బాపురం గ్రామంలో సభా వేదిక వద్ద ప్రతినిధులు కూర్చోవడానికి చేస్తున్న ఏర్పాటులను పర్యవేక్షించిన మహానాడు కమిటీ సభ్యులు, రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఎమ్మెల్సీ పేరా బత్తుల రాజశేఖర్, ఎమ్మెల్సీ రాం భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

# ముంచంగిపుట్టు టిడిపి మండల అధ్యక్షురాలిగా సన్యాసమ్మ

- రాష్ట్ర అధినాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు
- టిడిపి బలోపేతానికి అహర్నిశలు తన వంతు కృషి
- రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెదేపా పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తా..
- తెదేపా నూతన మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ (సంధ్య)



ముంచంగిపుట్టు, వజ్రభారతి, మే24: అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలిగా కిల్లో సన్యాసమ్మ (సంధ్య) ను టీడిపి అధిష్టానం నియమించింది. ఈ సందర్బంగా సన్యాసమ్మ శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. సాధారణ కార్యకర్తగా ఉన్న తనను అధిష్టానం మండలంలో పార్టీ బలోపేతం కోసం పడిన కష్టాన్ని గుర్తించి గతంలో తెదేపా అరకు పార్లమెంట్ మహిళ ఉపాధ్యక్షురాలుగా, ప్రస్తుతం ముంచంగిపుట్టు మండల టీడిపి అధ్యక్షురాలిగా తనను నీయమించిందన్నారు. దీంతో మరింత తన బాధ్యతను పెంచిందన్నారు. తనకు ఇంతటి అవకాశం ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణికు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ కు, అరకు తెదేపా ఇంచార్జ్ దొన్నుదొరకు, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కు, ముంచంగిపుట్టు మండల దేశం పార్టీ నాయకులకు, పార్టీ పెద్దలకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర అదినాయకత్వం తనపై ఉంచిన గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వర్తిస్తానని, వర్గ విభేదాలు లేకుండా పార్టీ కార్యకర్తలు, అందరి సహకారంతో మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తాను శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు. మండలంలో ఉన్న దేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ సహకరించాలని ఆమె కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ముంచంగిపుట్టు మండలంలో అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. తెదేపా పార్టీలో కష్టపడి పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేసే ప్రతి కార్యకర్తను పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని అటువంటి వారికి పార్టీలో సముచిత స్థానం ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా నూతన మండల పార్టీ అధ్యక్షురాలుగా నియమింపబడిన సన్యాసమ్మను మంచంగిపుట్టు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించి ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గడ్డంగి రామ్మూర్తి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కిల్లో బలరాం, టిడిపి సీనియర్ నాయకులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వంతల రామస్వామి, మండల పార్టీ ఉపాధ్యక్షులు సమాల బాబూజీరావు, సీనియర్ నాయకులు నాయకం శంకర్రావు, మాజీ వైస్ ఎంపీపీ రెయ్యల కొండలరావు, ఏనుగురాయి మాజీ సర్పంచ్ మజ్జి సీతారాంతో పాటు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వెన్నా శివ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు

శంఖవరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) మే, 24: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా జన్మదిన వేడుకలు రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు (శివ ) ఆధ్వర్యంలో శంఖవరం మండలం కత్తిపూడి టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా కూటమి నాయకుల కోలాహాలం మధ్య భారీ కేకు కట్ చేసి తమ అభిమాన నాయకురాలు,ఎమ్మెల్యే సత్యప్రభ రాజాకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్వర్గీయ వరుపుల రాజాకి అత్యంత సన్నిహితుడిగా,ఎమ్మెల్యే సత్యప్రభ రాజా ప్రధాన అనుచరుల్లో ఒకరిగా ఉన్న వెన్నా శివ అనుచర గణం భారీ సంఖ్యలో ఈ జన్మదిన వేడుకల్లో పాల్గొనడంతో సందడి వాతావరణం నెలకొంది.ఈ సందర్బంగా భారీ బాణసంచా కాల్చి ఎమ్మెల్యే సత్యప్రభపై తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్బంగా వెన్నా శివ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్దే ప్రధాన ధ్యేయంగా,ప్రజా సంక్షేమమే ప్రథమ లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రెసిడెంట్ కేలంగి జనార్దన్,మండల పార్టీ యూత్ ప్రెసిడెంట్ గౌతు కన్నారావు,మాజీ ఎంపీటీసీ కంచిబోయిన శ్రీను, కొయ్యా రమణ,జనసేన నాయకులు గాబు సుభాష్,యర్రంశెట్టి బాబ్జి,కీర్తి కుమార్,భారీ సంఖ్యలో కూటమి నాయకులు,వెన్నా శివ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## వై ఎ స్సార్ సీపీ బలోపేతానికి కృషి చేద్దాం

### వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు




ప్రత్తిపాడు, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) మే, 24:- నియోజకవర్గంలో వై ఎ స్సార్ సీపీ ని మరింత బలోపేతం చేసేందుకు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడి లో మాజీ మంత్రి పీఏసీ సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసంలో వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును శంకవరం మండలం అచ్చంపేట గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, ఏలేశ్వరం మండలం రమణయ్యపేట మాజీ సర్పంచ్ సిరికోటి రామారావు, ఏలేశ్వరం ఒకటో వార్డుకు చెందిన సిరికోటి ప్రసాద్ వైసీపీ నాయకులు గిరిబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. గిరిబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజల హృదయాల్లో వైఎస్ఆర్ సీపీకి సుస్థిర స్థానం ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్క కార్యకర్తను ఎప్పటికీ మర్చిపోమన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని నియోజకవర్గంలో వైసిపి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## విజ్ఞాన జ్యోతులు గ్రంథాలయాలు...



ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) మే, 24:- :విజ్ఞాన వెలుగులు ప్రసరించడానికి గ్రంధాలయాలు జ్యోతులుగా ప్రజ్వలిస్తాయని విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు వాస పుల్లయ్య అన్నారు.స్థానిక గ్రంథాలయంలో గత 27 రోజులుగా నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరానికి పుల్లయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సకల విద్యలు శోధించు ఆలయం గ్రంథాలయం అన్నారు. గ్రంథాలయ పాలకుడు కవికొండల సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర గ్రంథాలయశాఖ సంచాలకులు ఎ.కృష్ణ మోహన్ ఆదేశములతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఏలేశ్వరం శాఖా గ్రంథాలయం నందు శనివారం నాడు విద్యార్థులకు కథలు చదువుట,వ్రాయుట శిక్షణ ఇవ్వడం జరిగిందని మరియు చిత్రకారుడు మామిడిరామారావు చిత్రలేఖనం,ఒరిగామి నిర్వహించారని ఆయన తెలిపారు. ఈతరగతులలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకుస్వీట్స్ పంపిణీ చేసామని అన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సత్య ప్రభ జన్మదినం




ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) మే, 24:- ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా జన్మదినాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు.పలుచోట్ల భారీ కేకులను కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేసి దేవాలయాల్లో పూజలు నిర్వహించి,దాహార్తిలకు మజ్జిగ పంపిణీ చేసి ఎమ్మెల్యే సత్యప్రభపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు.లింగంపర్తి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు, తెలుగు యువత మండల అధ్యక్షులు పెంటకోట శ్రీధర్,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## సేవా కార్యక్రమాలతో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ జన్మదిన వేడుకలు





ప్రత్తిపాడు, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) మే, 24:- ప్రత్తిపాడు నియోజకవర్గ వ్యాప్తంగా కేకులు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసిన టిడిపి శ్రేణులు ప్రత్తిపాడు, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా జన్మదిన వేడుకలు పలు సేవా కార్యక్రమాలత టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ప్రత్తిపాడు పార్టీ కార్యాలయంలో యాళ్ల జగదీష్,కొమ్ముల కన్నబాబు నేతృత్వంలో టిడిపి శ్రేణులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.స్థానిక శివాలయంలో కూటమి నాయకులు వెలుగులు నాని, గోపిశెట్టి శ్రీను పోలిశెట్టి శ్రీను,మదినే వెంకన్న దొర,ముత్యాల రాంబాబు, రావూరి తాతాజీ,మాజీ ఎంపీటీసీ వీరబాబు తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పంచాయతీ కార్యాలయం వద్ద భారీ కేక్ కట్ చేసి, గ్రామస్తులకు స్వీట్స్ పంపిణీ చేసి ఎమ్మెల్యే కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో టిడిపి శ్రేణులు పాల్గొన్నారు. ప్రత్తిపాడు మార్కెట్ వద్ద ఎమ్మెల్యే అభిమానులు 15 కేజీల కేక్ కట్ చేసి స్వీట్స్, మజ్జిగ ప్రజలకు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. ప్రతిపాడు మండలం టి.రాయవరం గ్రామ సర్పంచ్ తటవర్తి సుబ్బారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా జన్మదిన వేడుకలు నిర్వహించారు.మండలంలోని శరభవరం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు అమరాది వెంకట్రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా పుట్టినరోజు వేడుకలు.కేక్ కట్ చేసి,స్వీట్స్ పంపిణీ చేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి శ్రేణులు తెలిపారు. మండలంలోని ఉత్తరకంచి, వేములపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా జన్మదిన వేడుకలు ఉత్తరకంచి సర్పంచ్ మంతెన వెంకటరమణ,సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి లొండ లోవరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకురాలు ఎమ్మెల్యే సత్యప్రభకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు శీరం శ్రీను,కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పెద్దనాపల్లిలో ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

ఏలేశ్వరం, వజ్ర భారతి, ప్రతినిధి,( ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ ఎం. రాజశేఖర్) మే, 24: ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అడుగులు వేస్తున్నారని స్థానిక ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) అన్నారు. ఈ మేరకు మండలంలోని పెదనాపల్లి గ్రామంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరపుల సత్యప్రభ పుట్టినరోజు వేడుకలను స్థానిక సచివాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టినరోజు వేడుకలలో భాగంగా కేక్ ని కట్ చేసి ప్రజలకు పంచారు. ఈ సందర్భంగా ఎంపీపీ గొల్లపల్లి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రత్తిపాడు శాసనసభ్యురాలు సత్య ప్రభుకు వారి గ్రామం తరపున ఏలేశ్వరం మండల ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. అలాగే నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే సత్య ప్రభను ఎన్నుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు వేగవంతంగా జరగడంలో ఎమ్మెల్యే పాత్ర కీలకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ఎమ్మెల్యే అభిమానులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు కార్మికులకు ఏం ఏం పల్లం రాజు , వైఎస్ షర్మిల రెడ్డిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది

### కాకినాడ డిసిసి అధ్యక్ష, అధికార ప్రతినిధులు మాదేపల్లి సత్యానందరావు, మరోతి శివ గణేష్

**జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) మే, 24:-** విశాఖ ఉక్కు కార్మికులను 2000 మందిని ఉద్యోగాల నుండి తొలగించి, వారికోసం ప్రాణత్యాగానికి సిద్ధపడి ఆమరణ నిరాహార దీక్షకు ఉపక్రమించిన పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల రెడ్డి అక్రమ దీక్షా బంగానికి సంబంధించి కేంద్ర మాజీ మంత్రి, సిడబ్ల్యుసి సభ్యులు డాక్టర్ ఎంఎం పల్లంరాజు ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా డిసిసి కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు మాదేపల్లి సత్య నందరావు, డిసిసి అధికార ప్రతినిధి మరోతి శివ గణేష్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ మాదేపల్లి సత్యానందరావు, జగ్గంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మరోతి శివ గణేష్ లు మాట్లాడుతూ 1947 తర్వాత స్వాతంత్ర భారత దేశ నిర్మాణం కాంగ్రెస్ పార్టీతో మాత్రమే సాధ్యమైందని.బాక్రానంగల్ బహుళార్ధ సాధక ప్రాజెక్టు, శ్రీశైలం బహుళార్ధ సాధక ప్రాజెక్టు, నాగార్జునసాగర్ బహుళార్ధ సాధక ప్రాజెక్టు,ఏ ఐ ఎం ఎస్ , ఐఐటీ, ఎన్ ఐ టి,ఇస్రో, బ్యాంకుల జాతీయకరణ, 137 రకాల సబ్సిడీరీ బ్యాంకుల నిర్మాణము, సగం మంది అర్ధాకలి సగం మంది సంపూర్ణ ఆకలితో ఉన్న



60 కోట్ల మంది భారతీయులకు అన్నం పెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని ప్రతి భారతీయుడు గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.పండిట్ జవహర్లాల్ నెహ్రూ సారధ్యంలో 1963వ సంవత్సరంలో తీర ప్రాంతాల్లో కర్మాగారాలు నిర్మాణం చేయాలని ఆలోచనలో నుండి విశాఖ ఉక్కు అంశం ప్రారంభమైందని, 1971వ సంవత్సరంలో ఇందిరా గాంధీ విశాఖ ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేశారని, 1982 సంవత్సరంలో మొదటి ఉత్పత్తి ప్రారంభమైందని, 1992 సంవత్సరంలో కాంగ్రెస్ ప్రధాని విశాఖ ఉక్కుని జాతికి అంకితం చేశారని, విశాఖ ఉక్కు ప్రతి అంశంలోని కాంగ్రెస్ పార్టీ ఉందని కాంగ్రెస్ పార్టీని కొనియాడారు.మూడు లక్షల విలువచేసే 23 వేల ఎకరాల విశాఖ స్టీల్ ప్లాంట్ భూమిని ఆదానికి కట్టబెట్టే దానికి, పరిశ్రమపై అప్పులను ప్రభుత్వం తీర్చే దానికి, 34,000గా ఉన్న ఉద్యోగస్తులను 16 వేలకు కనీసం తగ్గించాలని విన్యాసాలు చేస్తూ ఉద్యోగులను పరిశ్రమల నుంచి దఫ దఫాలుగా తొలగిస్తూ విశాఖ ఉక్కు కార్మికుల జీవితాలతో ఈ ఎన్డీఏ ప్రభుత్వం ఆడుకుంటుందని, దానిని తెలుగుదేశం, జనసేన నాయకత్వాలు వేడుక చూస్తున్నయని దుయ్యబట్టారు.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రగల్బాలు పలికిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లకు చిత్తశుద్ధి ఉంటే 2000 మంది విశాఖ ఉక్కు కార్మికులను తొలగించిన అంశంపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. ప్రజలు త్వరలోనే ఎన్డీఏ కూటమీ పార్టీలకు రాజ్యాంగ హక్కు ఓటు హక్కు ద్వారా బుద్ధి చెబుతారని జోష్యం చెప్పారు. విశాఖ ఉక్కు కార్మికులకు న్యాయం జరిగే వరకూ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు వత్సవాయి సత్యనారాయణ రాజు అనే బాబు, పిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ నక్క సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కిర్లంపూడిలో క్రైస్తవుల సహాయ మత దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) మే, 24:- కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం కిర్లంపూడి అంబేద్కర్ నగర్ లో నూతనంగా నిర్మించిన క్రైస్తవుల సహాయ మాత దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రైస్తవ సహాయ మాత దేవాలయం నిర్మించడం, క్రైస్తవులందరూ కూర్చుని ప్రార్థించుకోవడానికి ఎంతో అనువుగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, కిర్లంపూడి గ్రామ సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, టిడిపి యువ నాయకులు కాళ్ళ వెంకటేష్, సరిసే శివ, యల్లపు చిన్న అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



# పంజాబ్ నేషనల్ బ్యాంక్ నూతన శాఖను ప్రారంభించిన సింగరేణి సీఎండీ ఎం. బలరాం






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: వజ్ర భారతి,మే 24: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని గణేష్ టెంపుల్ లైన్ వద్ద పంజాబ్ నేషనల్ బ్యాంక్ నూతన శాఖను శనివారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఛైర్మన్ %ఌ% మేనేజింగ్ డైరెక్టర్ ఎం. బలరాం ( ఐ ఆర్ ఎస్)చేతుల మీదుగా బ్యాంక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బలరాం నాయక్ మాట్లాడుతూ కొత్తగూడెం కేంద్రంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ ని నిర్మించడం వల్ల చుట్టుపక్కల, రైతులకు ,ఉద్యోగస్తులకు , ప్రజలందరికీ రుణాలు అన్నివేళలా సహాయ సహకారాలతో అందుబాటులో ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఎస్బీ సర్కిల్ హెడ్ సుజిత్ కుమార్ జె. హెచ్. ఏ., మేనేజర్ మాలోత్ పూర్ణ ఆధ్వర్యంలో నిర్వహణ జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో నాగ సీతారాములు రంగా కిరణ్ మొరిశెట్టి భవాని ప్రసాద్, పల్లపోతు వాసు, తాటిపల్లి శంకర్ బాబు, ముక్క మధు, మిట్టపల్లి మురళి, డా. మోహన్ బాబు, బాగా రవి తదితరులు ఉన్నారు.

# మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల చిప్పల్ తుర్తి పాఠశాల నుండి జక్కపల్లి మోడల్ స్కూల్ కు11 మంది విద్యార్థులు ఎంపిక

## రాష్ట్రస్థాయిలో 19వ ర్యాంకు సాధించిన విద్యార్థి వడ్ల ప్రణవి

## ప్రభుత్వ పాఠశాల పనితీరుపై హర్షం వ్యక్తం చేసిన మండల విద్యాధికారి తారా సింగ్

మెదక్ జిల్లా వజ్ర భారతి న్యూస్ మే 24 జిల్లా స్టాఫ్ రిపోర్టర్: బ్యాగరి మహేందర్: మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం లోని జక్కపల్లి మోడల్ స్కూల్ కు మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల చిప్పల్ తుర్తి పాఠశాల నుండి2025-26 విద్యా సంవత్సరానికి గాను 11మంది విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాధికారి డి.తారసింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ . రవికుమార్ తెలిపారు. ఎంపికైన 11 మంది విద్యార్థులలో వడ్ల.ప్రణవి అనే విద్యార్థిని రాష్ట్రం లో 19 వ ర్యాంకు జిల్లాలో మొదటి ర్యాంకు సాధించి నందుకు గాను మండల ప్రభుత్వ పాఠశాలల పనితీరు పై ఎం.ఈ.ఓ. తారసింగ్ హర్షం వ్యక్తం చేశారు. ఎంపికైన11మంది విద్యార్థులలో 10వ ర్యాంకులోపు ముగ్గురు విద్యార్థులు వడ్ల.ప్రణవి 1వ ర్యాంకు, పార్వతి. శ్రీనిధి 4వ ర్యాంకు, డప్పు. వర్ధిని 8వ ర్యాంకు సాధించడం పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్. రవికుమార్ ఉపాధ్యాయులు . వి.మోహనరావు, యన్.హనుమండ్లు, ఇ.కవిత ల కృషి ఎంతో ఉందని మండల ఎం.ఈ.ఓ. తారసింగ్ వారిని ప్రశంశించారు. గత 4,5 సంవత్సరాలనుండి మా గ్రామ పాఠశాల నుండి 10 నుండి 15మంది విద్యార్థులు మోడల్ స్కూల్ జక్కపల్లి కి ఎంపిక కావడం జరుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయుల పని తీరుపై సంతోషాన్ని వ్యక్తపరచడం జరిగింది.



# పటేల్ గూడ పరిధిలోని బి.ఎం.ఎన్. కాలనీలో పర్యటించిన బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్

**కాలనీలో సమస్యల పరిష్కారానికి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి పోరాటం చేస్తా**

**కాలనీవాసులు ఆందోళన చెందవద్దు మనో ధైర్యంతో ఉండండి అన్న**

**ప్రముఖ సామాజిక సేవకుడు బి ఆర్ ఎస్ నాయకుడు ఐలాపురం మాణిక్ యాదవ్**



**తెలంగాణ రాష్ట్ర వజ్ర భారతి న్యూస్ మే 24 తెలంగాణ రాష్ట్ర బ్యూరో: డా.ఏర్పుల శ్రీనివాస్:** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మండల్ పటేల్గూడ పరిధిలోని బీఎంఎన్ కాలనీలో బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పర్యటించి ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికే కాలనీలన్నీ చెరువులను తలపించే స్థితి కలుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనుభవం లేని డ్రైనేజీ వ్యవస్థ అమలుతో కాలనీ తీవ్రంగా ప్రభావితమైందని స్పష్టం చేశారు. ఈ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని కాలనీవాసులకు భరోసా ఇచ్చారు. ప్రజల హక్కులను కాలరాసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఆయన స్పష్టం చేశారు. కాలనీవాసుల సమస్యలపై ఎప్పటికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. సాధ్యమైనంత వరకు అన్ని సమస్యలకు పరిష్కార మార్గాలు చూపిస్తానని చెప్పారు. దీనికి గల కారకులని వదలమని ఇంతవరకు దాచుకోవడం దోచుకోవడం అన్న చందంగా గత పాలకుల తీరు ఉందని విమర్శించారు ఇప్పటికైనా ఆ దోచుకున్న సొమ్ముని కాలనీ ప్రజల కోసం ఖర్చు చేసి వాళ్ళు చేసిన పాపాలని కడుక్కోవాలని డిమాండ్ చేశారు. “వేల కోట్లు సంపాదించిన కొందరు నాయకులు ప్రజల బాధలు గమనించకుండా, సమస్యలపై స్పందించకుండా, నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా బాధాకరం,” అని ఐలపూర్ మాణిక్ యాదవ్ గారు వ్యాఖ్యానించారు. “సమస్యల సమయంలో కనిపించకుండా, ఎన్నికల సమయానికే వచ్చి ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే నేతలందరికీ ప్రజలు ఈసారి గుణపాఠం చెప్తారు,” అని పేర్కొన్నారు.



# హెల్మెట్ ధరించండి సురక్షితంగా ప్రయాణించండి జగ్గంపేట సి ఐ వై ఆర్ కే

జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) మే, 24:- కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరిస్తే సురక్షితంగా గమ్యస్థానాన్ని చేరవచ్చునని జగ్గంపేట సి ఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు. శనివారం సాయంత్రం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో హెల్మెట్ వాడకంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. గ్రామంలో అనుమానాధస్పద వ్యక్తులు కదలికలు, అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని సి ఐ కోరారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై రఘునాథరావు, కాట్రావులపల్లి గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**కిర్లంపూడిలో క్రైస్తవుల సహాయ మత దేవాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి తోట నరసింహం మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు**



జగ్గంపేట, వజ్ర భారతి, ప్రతినిధి,( జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ సాయి దుర్గ) మే, 24:-కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం కిర్లంపూడి అంబేద్కర్ నగర్ లో నూతనంగా నిర్మించిన క్రైస్తవుల సహాయ మాత దేవాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పాల్గొని. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దైవజనులు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి కార్యక్రమంలో పాల్గొన్న తోట నరసింహం, జ్యోతుల చంటిబాబు,ముద్రగడ గిరిబాబు లను దేవాలయ కమిటీ సభ్యులు శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జగపతినగర పంచాయతీ మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, మాజీ సొసైటీ ఛైర్మన్ చదలవాడ బాబీ , యల్లపు నానాజీ , మూరా శ్రీను అధిక సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గడ్డపై ధమ్మాచారుల శిక్షణ తరగతులు ప్రారంభం



వజ్ర భారతి, దినపత్రిక. తెలంగాణ స్టేట్ బ్యూరో. డా. పిల్లుట్ల స్వామి. మే 24: ధమ్మాపద ఫిలోమత్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం ఆదివారం 2రోజుల పాటు ధమ్మాచారుల శిక్షణ కార్యక్రమం ఘనంగా ప్రారంభమైనాయి. రంగారెడ్డి జిల్లా, నాగార్జున సాగర్ రోడ్, మంగళగిరి, భారత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ కాలేజీలో ఈ శిక్షణ తరగతులు సొసైటీ అధ్యక్షులు తోకల సంజీవ్ వారి కార్యవర్గం చొరవతో సాగుతుంది. ఇందులో ప్రధాన మార్గదర్శకులుగా ఉత్తరప్రదేశ్ మీరట్ నుంచి ప్రఖ్యాత బుద్ధిస్ట్ మేధావి బంతే డాక్టర్ నాగభూషణం బుద్ధ వందనంతో ట్రైనింగ్ శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం తెలుగు నేలపై ధమ్మాచారి వ్యవస్థ నిర్మాణం యొక్క అవశ్యకృతను చక్కగా వివరించారు. ఈ సిస్టమ్ ద్వారానే తమ సమతవాద బౌద్ధాన్ని శాస్త్రీయ పద్ధతిలో విస్తరింపగలమని అనేక దేశీయ అంతర్జాతీయ ఉదాహరణలో అవగతం చేశారు. స్వేచ్ఛ ఆలోచన పత్రిక సంపాదకులు హనుమంతరావు అంబేడ్కర్ రచించిన బుద్ధ మరియు ఆయన ధమ్మం అనే గోప్ప గ్రంథం విశిష్టతలను పులకింపజేశారు. చివర్లో ఉపాసకులు తాడి సురేష్ తన తండ్రి జ్ఞాపకార్థం మంచి ప్రశ్నలు మంచి జవాబులు అనే హేతుబద్ధ పుస్తకాన్ని ఆవిష్కరించి,వంద కాపీలు హాజరైనవారికి ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరంలో తెలంగాణ రాష్ట్రంలోని ఇంచుమించు అన్ని జిల్లాలు, ఆంధ్రప్రదేశ్ నుంచి నల్గురు ప్రతినిధులు, మొత్తం మహిళలతో పాటు తొంభైమంది బౌద్ధ ఉపాసకులు శిక్షణ పొందుతున్నారు. ఈ మేరకు శనివారం రాలేనివారు ఆదివారం హాజరు కావొచ్చని నిర్వాహకులు బౌద్ధ లోకానికి విజ్ఞప్తి చేశారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జాతర మహోత్సవం ఆహ్వానం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :సుజాతనగర్ మండలం, వజ్ర భారతి, మే 24: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో సుమారు 300 సంవత్సరాల చరిత్ర కలిగినటువంటి పరిసర ప్రాంతంలో భక్తుల కోరిన కోర్కెలు తీర్చేటి కొంగు బంగారమైన కొర్లపాటి అంకమ్మ దేవి మహాలక్ష్మి దేవతల జాతర శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవము 26 5 2025 నుండి 02 06 2025 సోమవారం వరకు జాతర మహోత్సవము జరుపుటకు ఆలయ కమిటీ సభ్యులు సుజాతనగర్ ఎస్ఐ రమాదేవి , డిటి కె నాగరాజు ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు . ఈ సమావేశంలో సుజాతనగర్ మండలం గ్రామాల నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు జనార్ధన చర్మ , అయ్యగారు రామారావు, డిటి కె నాగరాజు, సుజాతనగర్ ఎస్ఐ ఎం రమాదేవి, కమిటీ సభ్యులు ,కటికనేని సుధాకర్ రావు , లోతేటి నాగర్జున , కలవల నాగేశ్వరరావు ,బుక్క నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# కూకట్పల్లి ప్రెస్ క్లబ్ కొరకు శేరి సతీష్ రెడ్డికి వినతి పత్రం

**అందజేసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య**



**కూకట్ పల్లి వజ్రభారతి దినపత్రిక ప్రతినిధి (వీర శేఖర్ రెడ్డి) మే 24:** కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ కోసం వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని,శనివారం రోజు ఉదయం కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డికి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ సమాజ హితం కోసం పనిచేసే జర్నలిస్టుల కోసం ప్రెస్ క్లబ్ ను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించుకుని జర్నలిస్టులకు అందుబాటులోకి వెంటనే తీసుకువస్తానని,అలాగే జర్నలిస్టులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడంతో పాటు హెల్త్ కార్డులు,ఇన్సూరెన్స్ అందిస్తామని,సమాజంలో జర్నలిస్టులు గౌరవప్రదంగా జీవించేలా చర్యలూ తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పీ.వీ నాగరాజు,అడ్వైజర్ బి. కిషోర్ చారి, కో-ఆర్డినేటర్ ఎం.కళ్యాణ్ చక్రవర్తి, కోశాధికారి పుట్టి నగేష్, జాయింట్ సెక్రటరీ నాగుల అంజిబాబు,వి.సుజాత, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. లక్ష్మి, కల్చరల్ సెక్రటరీ కాసాని రంజిత్ కుమార్, ఈసీ మెంబర్ రవీందర్ రెడ్డి, వీర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# తెలుగుదేశం పార్టీకు కార్యకర్తలే వెన్నెముక

## వైసీపీ హయాంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం

## పండుగలా తణుకులో జిల్లా మహానాడు

## జిల్లా నలుమూలల నుంచి హాజరైన టిడిపి శ్రేణులు

**తణుకు, వజ్రభారతి, మే 24:** తెలుగుదేశం పార్టీకు వెన్నుముక కార్యకర్తలే అని జిల్లా అధ్యక్షులు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామరాజు అన్నారు. వైసీపీ హయాంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ఎదురొడ్డి కార్యకర్తలు నిలిచారన్నారు. తణుకులో శనివారం నిర్వహించిన జిల్లా మహానాడు కార్యక్రమంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంతెన రామరాజు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీ పేదల కోసం అహర్నిశలు కష్టపడుతోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి సొంత జిల్లాలో మహనాడు ఏర్పాటు చేసుకోవడం విశేషమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పెన్షన్లు, వివిధ పథకాలు సూపర్ సిక్స్ ద్వారా అమలు చేయడం జరుగుతోందన్నారు. 2019%-%24 మధ్య టిడిపి కార్యకర్తలు, నాయకులపై ఎన్నో కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురి చేసినప్పటికీ తమకు పార్టీ ముఖ్యమని పేర్కొంటూ ఎదురొడ్డి నిలిచారన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడపలో నిర్వహించబోయే మహానాడు విజయవంతం చేయాలని కోరారు. ఆచంట ఎమ్మెల్యే, మాజీ మంత్రి, పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీలో యువరక్తం రావాలనే చంద్రబాబు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా లోకేష్‌కు బాధ్యతలు అప్పగించడంలో విజయవంతమయ్యారని అన్నారు. రాష్ట్రంలో వైసీపీ రాక్షస పాలన అంతమొందించడంలో తెలుగుదేశంతోపాటు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందు ఉండి పోరాటం చేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేశారన్నారు. కూటమికి 164 సీట్లు సాధించడంలో టిడిపి కార్యకర్తలతోపాటు కార్యకర్తలు, రాష్ట్ర ప్రజలు, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఎంతో కృషి చేశారన్నారు. కూటమిలో బీజేపీ ఉన్నప్పటికీ ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం పార్టీ బలమైన రాజకీయ పార్టీగా నిలిచిందని చెప్పారు. ఇటీవల జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో బలహీన వర్గాలకు పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. మార్కెట్ కమిటీల్లో సైతం ఎస్సీ, బీసీలకు ప్రాధాన్యత కల్పించారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మరోసారి కూటమిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారు, శాసన మండలి మాజీ ఛైర్మన్ ఎండీ షరీఫ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కారణంగానే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు నిరూపించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అనేది స్వచ్ఛంద సేవా సంస్థ లాంటిదన్నారు. ఇందిరాగాంధీ లాంటి శక్తిని ఎదుర్కొన్న మహనీయుడు నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు. పరిపాలన దక్షత కలిగిన నేత చంద్రబాబుఅని ప్రజలు నమ్మిన కారణంగానే నాలుగు పర్యాయాలు ముఖ్యమంత్రిగా ప్రజలు అవకాశం కల్పించారని చెప్పారు. అనుభవం కలిగిన చంద్రబాబునాయుడు మరో పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలని పవన్‌కల్యాణ్ ఆకాంక్షించారని గుర్తు చేశారు.

మాజీ ఎంపీ, పొలిట్‌బ్యూరో సభ్యులు తోట సీతరామలక్ష్మి మాట్లాడుతూ ఒక ప్రాంతీయ పార్టీను 43 సంవత్సరాలుగా దేశ, విదేశాల్లో సత్తా చాటేవిధంగా తెలుగుదేశం పార్టీ నిలిచిందన్నారు. అధికారం ఉన్నా లేకపోయినా ప్రజల్లో ఉంటూ పార్టీను వెన్నంటి ఉన్న కార్యకర్తల సంక్షేమానికి కట్టుబడిన నేత చంద్రబాబు అన్నారు. గత అయిదేళ్ల వైసీపీ పాలనలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మనోధైర్యంతో నిలిచి పోరాడారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ కమిటీ కోశాధికారి, మాజీ ఆర్టీసీ ఛైర్మన్ మెంటే పారధి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఎన్నో కుంభకోణాలకు పాల్పడిన జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు ఇచ్చిన హామీల్లో భాగంగా సూపర్ సిక్స్ పథకాలను ఒకొక్కటిగా అమలు చేస్తున్నారని చెప్పారు. డీసీసీబీ ఛైర్మన్, ఏలూరు జిల్లా టిడిపి







అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన నందమూరి తారకరామారావు చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. రాష్ట్రాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేయడానికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నరేంద్రమోదీ త్రయం విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా అనేక సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారని పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి తనకు అడ్డాగా చెప్పుకునే కడపలో మహానాడు ఏర్పాడు చేయడం అభినందనీయమన్నారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహనరావు మాట్లాడుతూ సంక్షేమానికి నిర్వచనం చెప్పిన మహెూన్నతుడు నందమూరి తారకరామారావు అని అన్నారు. వెనుకబడిన వర్గాలకు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ చంద్రబాబునాయుడు ఎన్నో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతున్నారని చెప్పారు. గత అయిదేళ్లలో ఎన్నో కుంభకోణాల్లో ఇరుక్కున్న జగన్‌మోహన్‌రెడ్డి జైలుకు వెళ్లే సమయం వచ్చిందన్నారు. ఏపీ భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జి మాట్లాడుతూ మెట్టప్రాంత రైతులను ఆదుకునే విధంగా సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించి ఇక్కడి ప్రాంత రైతులకు ఆరాధ్య దైవంగా నందమూరి తారక మారామావు చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిని గెలిపించేలా శ్రేణులు కృషి చేయాలన్నారు. మాజీ మంత్రి, ఏపి మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకు కార్యకర్తలే కొండంత ధైర్యం అన్నారు. తెగింపు, ధైర్యసాహసాహలతో కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా వారికి న్యాయం చేసే పార్టీ తెలుగు దేశం పార్టీ అన్నారు. కార్యకర్తలు లేనిదే తెలుగుదేశం పార్టీ లేదన్నారు.

### తీర్మానాలు

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంతెన రామరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తొలుత పలు తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదించారు. తెలుగుదేశం పార్టీ 43 వసంతాల ప్రస్థానం, ఆపరేషన్ సింధూర్‌కు మద్దతు, అమరులైన కార్యకర్తలకు నివాళి, ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని, కార్యకర్తల సంక్షేమం%-%నారా లోకేష్ పాత్ర, కూటమి పార్టీల ఐక్యత, చంద్రబాబు%-%లోకేష్%-%పవన్ కల్యాణ్%-%నరేంద్రమోదీలకు అభినంద తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన పహల్గామ్ తీవ్రవాదుల దాడిలో మృతి చెందిన యాత్రికులతోపాటు ఆపరేషన్ సింధూర్‌లో వీరమరణం పొందిన జవాన్లకు కొద్దిసేపు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అంతకుముందు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు.

### మహానాడులో పాల్గొన్న నేతలు.

తణుకులో శనివారం నిర్వహించిన జిల్లా మినీ మహానాడు కార్యక్రమంలో నరసాపురం అసెంబ్లీ ఇన్‌ఛార్జి పొత్తూరి రామాంజనేయరాజు, ఏపీ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, మాజీ ఎమ్మెల్యే ముళ్లపూడి వెంకటకృష్ణారావు, ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కూనధరాజు మురళీకృష్ణంరాజు, ఏపీ కమిటీ కోశాధికారి, ఏపీ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, తణుకు మున్సిపల్ మాజీ ఛైర్మన్ దొమ్మేటి వెంకటసుధాకర్, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు కొల్ల నాగేశ్వరరావు, వేంద్ర శ్రీనివాస్, పెచ్చేటి వెంకట నరసింహారావు, రాష్ట్ర తెలుగు మహిళ విభాగం ఆర్గనైజింగ్ కార్యదర్శి తమరాపు రమణమ్మ, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ తణుకు పల్లపరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జుత్తిగ శ్రీనివాస్, అత్తిలి ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, తణుకు మాజీ ఏఎంసీ ఛైర్మన్ బసవా రామకృష్ణ, తణుకు మాజీ మున్సిపల్ ఛైర్మన్ పరిమి వెంకన్నబాబు, తణుకు మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మంత్రిరావు వెంకటరత్నం, ఏపీ గవర సంఘం సభ్యులు పొలమరశెట్టి నాగేశ్వరరావు, తణుకు పట్టణ పార్టీ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ, తణుకు మండల అధ్యక్షులు పితాని మోహనరావు, ఇరగవరం మండల అధ్యక్షులు గోపిశెట్టి రామకృష్ణ, అత్తిలి మండలం అధ్యక్షులు ఆనాల ఆదినారాయణ, ఏపీ ఎస్సీ కార్పొరేషన్ కార్యదర్శి అబ్బదాసరి లాజర్, తణుకు, అత్తిలి ఏఎంసీ ఛైర్మన్లు కొండేటి శివ, దాసం ప్రసాద్, నాయకులు ఉప్పులూరి చంద్రశేఖర్, పామర్తి వెంకటరామయ్య, షేక్ సూరాసాహెబ్, జహంగీర్‌బాషా, చుక్కా సాయిబాబు, వావిలాల సరళాదేవి, సాదే సామ్యూల్‌రాజు, గారపాటి బాబ్జీ, అడ్డాడ శ్రీనివాసరాజు, పూతినీడి శ్రీనివాసరావు, అల్లూరి ధనరాజు, వేంద్ర నాగరాజేశ్వరరావు, దాసం బాబ్జీ, పొలిశెట్టి చంటి, కేతా సత్యనారాయణ, గోపిశెట్టి రత్నకుమారి, వేంద్ర శ్యామల, పెచ్చేటి చంద్రమోహన్, దాసరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



